

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం 25 నవంబర్ 2023 పేజీలు : 04


# ఈ నెల 29 నుంచి ప్రజా క్షేత్రంలోకి చంద్రబాబు వస్తున్నారు

## - మాజీ మంత్రి పరిటాల సునీత



కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న పరిటాల సునీత

**అనంతపురం, నవంబర్ 24 ప్రభాతవార్త బ్యూరో**

ఈనెల 29నుంచి టిడిపిఅధినేత చంద్రబాబు నాయుడు ప్రజా క్షేత్రంలోకి వస్తున్నారని, ఇక వైసీపీ నాయకులు ఇంటి దారి పట్టాల్సిందేనని మాజీ మంత్రి పరిటాలసునీత అన్నారు. అనంతపు రం రూరల్ పరిధిలోని పాపంపేట లో ఆమె బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్ర మాన్ని నిర్వహించారు. విద్యానగర్, తారు మసీదు తదితర ప్రాంతాల్లో స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటా టిడిపి, జనసేన ఉమ్మడి మేనిఫెస్టో కరపత్రాలను అందజేశారు. టిడిపి-జనసేన ప్రభుత్వం వస్తే మేము ఇచ్చిన పది హామీల్లో ప్రతి ఒక్కటి నె రవేరుస్తామన్నారు. అధికారంలోకి వచ్చాక కోతలు పెట్టే పద్ధతి వైసీపీదని, తాము ఏం చేస్తామనేదిలెక్కలతో సహా మీకు ముందే చెబుతామని సునీత వివరించారు. ఏ ఇంట ఎంత మంది ఉన్నారు. ఎవరెవరు ఏఏ పథకానికి లబ్ధిదారులు, వారికి ఐదేళ్లలో కలిగే లబ్ధిని వివరిస్తూ ముందుకు సాగారు. స్థానికంగా ఉన్న సమస్యలను ప్రజలు సునీత దృష్టికి తీసుకొచ్చారు. ఈ నాలుగున్నరేళ్లలో ఏఏ పనులు జరిగాయని ఆరా తీశారు. చాలా మంది టిడిపి హయాంలో జరిగిన పనులు తప్పా.. ఈ నాలుగేళ్లలో ఏమీ లేదని చెప్పారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ.. వైసీపీ హయాంలో అభివృద్ధి లేదు. సంక్షేమం లేదని ఉన్నదంతా దోపిడినేనని విమర్శించారు. ఇలాంటి ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్పాలన్నారు. టిడిపి, జనసేన ప్రభుత్వం వచ్చాక కాలనీల్లో ప్రతి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అక్రమ కేసులు పెట్టి చంద్రబాబుని అన్ని రోజులు నిర్బంధించారని, ఈ నెల 29 నుంచి ఆయన్ని ఎవరు ఆపలేరని సునీత అన్నారు.



# ఫామ్ 6,7,8 దరఖాస్తులను అత్యధిక ప్రాధాన్యతతో పరిష్కరిస్తున్నాం

## - రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్‌మీనాకు వివరించిన జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి



వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ ఎం.గౌతమి

**అనంతపురం కలెక్టరేట్, నవంబర్ 24 ప్రభాతవార్త**

విజయవాడ ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుండి శుక్రవారం డ్రాఫ్ట్ పబ్లికేషన్ రోజున పెండింగ్‌లో వున్న దరఖాస్తుల స్థితి, ప్రత్యేకంగా 30 రోజులకుపైగా పెండింగ్‌లో వున్న ఫారమ్‌లు, ఎస్ఎస్ఆర్-2024 సమయంలో స్వీకరించిన ఫారమ్‌లు, అనోమలిస్ పెండింగ్, ముసాయిదా జాబితాపై ఓట్ల చేర్పులు, తొలగింపులు, సవరణ లు, పెండింగ్ రాజకీయ పార్టీల ఫిర్యాదులు, ఈ రోల్‌పై రిపోర్ట్‌లు, ఎపిక్ కార్డుల జనరేషన్, పంపిణీ, పిఎస్ఇలు, డిఎస్ఇలు, తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్‌మీనా సమీక్ష నిర్వహిం చారు. అనంతపురం కలెక్టరేట్‌లోని విసి హాల్ నుండి వీడియోకాన్ఫరె న్స్‌లో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, డిఆర్ఓ గాయత్రిదేవి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ఎస్ఆర్-2024లో భాగంగా జిల్లాలో పెండింగ్ వున్న ఫామ్ 6,7,8 దరఖాస్తులను అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరిస్తున్నామ న్నారు. ఆయా దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. ఫామ్ 7 దరఖాస్తులను అత్యంత నాణ్యతగా పరిశీలించి పరిష్కరిస్తున్నామన్నారు. తొలగింపులకు సంబంధించి పోలింగ్ స్టేషన్ వారిగా రెండు శాతం అదనంగా తొలగింపులు చేసి వుంటే వాటిని పరిశీలన చేయిస్తామన్నారు. అనోమలిస్ పెండింగ్ దరఖాస్తులకు సంబంధించి రెండు రోజుల్లో అప్‌డేట్ పూర్తి చేస్తామన్నారు. జంక్ క్యారెక్టర్స్, 10కిపైన ఎలక్టోలర్స్ ఉన్నవాటికి సంబంధించి వెంటనే పరిష్కరిం చడం జరుగుతుందన్నారు. రాజకీయ పార్టీల ఫిర్యాదులకు సంబంధించి అప్‌డేట్ ప్రక్రియ చేయించడం జరుగుతోందని, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిత్యం సమావేశాలు నిర్వహించి అన్ని వివరాలు తెలియచేస్తున్నామని కలెక్టర్ వివరించారు. ఈ వీడియోకాన్ఫ రెన్స్‌లో ఆర్డీఒలు గ్రంధి వెంకటేష్, రాణి సుష్మిత, శ్రీనివాసులురెడ్డి, డిప్యూటి కలెక్టర్ రవీంద్ర, ఈఆర్ఓలు సుధారాణి, వెంకటేశ్వ ర్లు, ఎన్నికల విభాగం డిప్యూటి తహశీల్దార్ కనకరాజు, సీనియర్ అసిస్టెంట్ శామ్యూల్, ఎలక్షన్ డిటిలు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేశామని గర్వంగా చెబుతాం

## - సీఎం జగన్ సంక్షేమ అభివృద్ధిలో దేశానికే ఆదర్శం
## - అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనంత



వైసీపీ జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అనంత

**అనంతపురం సిటీ, నవంబర్ 24 ప్రభాతవార్త**

అనంతపురంలో అర్బన్ నియోజకవర్గ పరిధిలో గతంలో ఎ న్నడూ లేని రీతిలో రూ.800 కోట్లతో అభివృద్ధి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో జరిగిందని గర్వంగా చెబుతామని అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకరటరామిరెడ్డి పేర్కొన్నారు. వైపిపి నీడ్ జగన్ కార్యక్రమంలో అర్బన్ నియోజకవర్గ పరిధిలోని నవోదయ కాలనీ, రాజీవ్ కాలనీ పంచాయి తీల పరిధిలో శుక్రవారం కార్యక్రమాలను నిర్వహించా రు. ఆయా కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పాల్గొని తొలుత వైసీపీ జెండాను ఆవిష్కరించి ఆయా సచివాలయాల పరిధిలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల ద్వారా చేకూరిన ఆర్థిక లబ్దిని వివరించే బోర్డును ఆవిష్కరించా రు. ఈ సందర్భంగా ఆయా సమావేశాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. స్వాతంత్ర్య భారతదేశంలో ముఖ్యమం త్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నడూ నిర్వహించని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్రంలో అమలు చేస్తున్నారన్నారు. పార్టీలు, కులాలు మతాలకు అతీతంగా అర్హత ప్రమాణికంగా సంక్షేమ పథకాలను ప్రజల గుమ్మిటకే అందిస్తున్నారన్నారు. అనంతపు రం అర్బన్ నియోజకవర్గ పరిధిలో గతంలో ఎన్నడూ లేని రీతిలో రూ.800 కోట్లతో రోడ్లు, డ్రైనేజీలు ఇతరాత్ర అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నా రని, గర్వంగా తాము చెప్పుకునే రీతిలో అభివృద్ధిని చేస్తున్నఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ద్వారా మాత్రమే సాధ్యం అవుతుందన్నారు. అనంతపురం అర్బన్‌కు ధీటుగా నియోజకవర్గ పరిధిలోని నాలుగు పంచాయితీలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. రాజీవ్ కాలనీ పంచాయితీలో గతంలో ఎన్నడూ లేని రీతిలో రోడ్లు, డ్రైనేజీలతోపాటు మౌలిక వసతులను పెంపొందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా నవోదయ కాలనీ, రాజీవ్ కాలనీ పంచాయితీలలో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డికి ఆత్మీయ స్వాగతం పలికారు. రాజీవ్ కాలనీ పంచాయితీలో పంచాయితీ కార్యాలయం నుంచి సభా ప్రాంగనం వరకు నేతలు పూలు జల్లుతూ ఆత్మీయ స్వాగతం పలికారు. ఆయా కార్యక్రమాల్లో నగర మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, సర్పంచు ఆశాబి, జెసిఎస్ మండల ఇన్‌చార్జ్ ఆలమూరు శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ ఏకెఎస్ ఫయాజ్, వైస్ చైర్మన్ ఓబిరెడ్డి, కార్పొరేటర్ సంపంగి రామాంజినేయులు, రూరల్ మండల పార్టీ అధ్యక్షులు హుస్సేన్‌లతోపాటు ఆయా డివిజన్ల పరిధిలోని వైసీపీ నేతలు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముగిసిన సత్యసాయి జయంతి వేడుకలు

**పుట్టపర్తిటౌన్, నవంబర్ 24, ప్రభాతవార్త**

భగవాన్ సత్యసాయి బాబా 98వ జయంతి వేడుకలు శుక్రవారంతో ముగిశాయి. ఈ నెల 18 నుండి 24 వరకు ఈ వేడుకలు జరిగాయి. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ఈ వేడుకలలో పాల్గొనడం విశేషం. ప్రధానంగా భద్రతా పరంగా పోలీసులు చేపట్టిన చర్యలతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా జయంతి వేడుకలు ముగిశాయి. వారంరోజుల పాటు ప్రశాంతి నిలయంలో దేశవిదేశీభక్తు లు, పర్యాటకులు పుట్టపర్తి పరిసర ప్రాంతాలకు ప్రజలకు ట్రస్ట్ వర్గాలు విందుభోజనాలు అందించారు. స్వదేశీ, విదేశీ వైద్యనిపుణులచే నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి వైద్యపరీక్షలు చేయించు కున్నారు. అలాగే పట్టణంలో ప్రముఖులు అన్నసంతర్పణ కార్యక్రమాలు చేపట్టారు. మున్సిపాలిటీ శాఖ ఆధ్వర్యంలో మౌళిక వసతులు కల్పించడంలో పూర్తిగా విఫలమైం దని చెప్పవచ్చు. ముఖ్యంగా తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయడం, త్రాగునీటి సౌకర్యం కల్పించడంలో అధికారులు విఫలమయ్యారు. గతంలో పట్టణం నలువైపులా స్వాగత తోరణాలు ఏర్పాటు చేస్తుండగా, ఈ యేడాది కనీసం ప్రజలకు స్వాగత తోరణాలు ఏర్పాటు చేయడంలో కూడా మున్సిపాలిటీ వారు అలసత్వం వహించడం గమనార్హం. సత్యసాయి వేడుకల సందర్భంగా ప్రశాంతి నిలయంలోని సాయికుల్వంత్ సభా మండపంలో వారంరోజుల పాటు నిర్వహించిన సంగీత గానకచేరీలు, విద్యార్థులు నిర్వహించిన నాటికలు భక్తులను అమితంగా ఆకట్టుకున్నాయి. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రశాంతి నిలయంలో ట్రస్ట్ వర్గాలు అన్ని మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేశారు.

# 70% దరఖాస్తులు పరిష్కరించాం

## - జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు



వీడియోకాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

**శ్రీసత్యసాయిజిల్లా, నవంబర్ 24, ప్రభాతవార్త ప్రతినిధి:**

ఓటరు జాబితాలో ఇప్పటివరకు ఫారం-6, 7,8లకు సంబంధించ 20313 దరఖాస్తులు అందాయని, వాటిలో 30 రోజులు దాటిని 1203 దరఖాస్తులు మాత్రమే ఇంకా పరిష్కరించాల్సి ఉందని, 70శాతం దరఖాస్తులను పరిష్కరించినట్లు శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు వివరించారు. శుక్ర వారం విజయవాడ ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుండి డ్రాఫ్ట్ పబ్సి కేషన్ రోజున పెండిలో ఉన్న దరఖాస్తుల స్థితి, ప్రత్యేకంగా 30రోజులకుపైగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, ఎస్ఎస్ఆర్-2024 సమయంలో స్వీకరించిన ఫారాలు, అనోమలిస్‌పెండింగ్, ముసాయిదా జాబితాపై ఓట్ల చేర్పులు మార్పులు, తొలగింపులు, సవరణ, పెండింగ్, రాజకీయ పార్టీల ఫిర్యాదులు, ఈరోల్‌పై రిపోర్టులు, ఎపిక్ కార్డుల పంపిణీ, పిఎస్ఇ, డిఎస్ఇ తదితర అంశాలపై అన్నిజిల్లాల కలెక్టర్లలో రాష్ట్ర చీఫ్‌ఎలక్టోరల్ ఆఫీసర్, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశం నందు పుట్టపర్తి కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్, ఆర్‌డిఓలు పుట్టపర్తి భాగ్యరేఖ, కదిరి వంశీకృష్ణారెడ్డి, ధర్మవరం రమేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో కలెక్టర్ మాటాల్డఉతూ, అనోమాలిస్ పెండింగ్,ముసాయిదా జాబితాపై ఓట్ల చేర్పులు, తొలగింపులు, సవర ణలు, రాజకీయ పార్టీల పెండింగ్ ఫిర్యాదులు, ఈరోల్పై రిపోర్ట్‌లు, ఎపిక్ కార్డుల జనరేషన్, పంపిణీ, పిఎస్ఇలు, డిఎస్ఇలు తదితర అంశాలపై వివరించారు. నూతనం గా ఓటు హక్కుకోసం జిల్లావ్యాప్తం గా 18 యేళ్ళు నిండిన 8 వేల మంది దరఖాస్తు చేసుకున్నారని, ప్రతి వారం రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించి వారికి వారం వారం జరుగుతున్న ప్రగతిపై సమీక్షలో వివరిస్తున్నట్లు తెలియజేశారు. ధర్మవరం, కదిరి, మడకశిర అర్బన్ ప్రాంతాల్లో తొలగింపు ఓట్లపై ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు.

# వైభవంగా తెప్పోత్సవం

## - గంగపూజ చేసిన ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి దంపతులు





**శింగనమల, నవంబర్ 24 ప్రభావార్త**

భక్తుల గోవింద నామస్మరణతో శింగనమల రంగరాయల చెరువు పులకించింది. విద్యుత్ దీపకాంతులు పూలతో అలంకరించిన తెప్పపై సీతాఆత్మరామస్వామి భూదేవి, శ్రీదేవి సమేత గోల్కొండ వెంకటరమణస్వామి ఆంజినేయస్వామి వాసవి మాత విగ్రహాలను అత్యంత వైభవంగా ఊరేగించారు. తెప్పోత్సవానికి మండలంలోని పలు ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. మధ్యాహ్నం 4 గంటలకు స్వాముల విగ్రహాలను రామాలయం నుంచి చెరువు వద్దకు పల్లకిలో ఊరేగింపుగా తీసుకొచ్చారు. సాయంత్రం 5 గంటలకు తెప్పపైన విగ్రహాలను కొలువు తీర్చి పూజలు చేశారు. తెప్పోత్సవం ముగిశాక, గ్రామంలో విగ్రహాలను ఊరేగించారు.

**ఎమ్మెల్యే దంపతుల ప్రత్యేక పూజలు :**

ప్రతి యేటా కార్తిక మాసం ద్వాదశ రోజున ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి ఆధ్వర్యంలో తెప్పోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది కూడా తెప్పోత్సవాన్ని నిర్వహించారు. తెప్ప చెరువు మధ్యలోకి వెళ్లిన తర్వాత ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి దంపతులు గంగపూజ చేశారు. శింగనమల చెరువు ఎప్పుడూ నీటితో కలకలలాడుతూ ఉండాలని, పంటలు బాగా పండాలని, రైతులు మత్స్యకారులు ప్రజలు సుభిక్షంగా ఉండాలని దేవుడుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, డిసిఎంఎస్ డైరెక్టర్ బొమ్మనశ్రీరామిరెడ్డి, ఏపి నాటక అకాడమి చైర్‌పర్సన్ శివ ప్రమీళ, ఎంపిపి యోగేశ్వరి, వైసీపీ మండల కన్వీనర్ పట్నం నగేష్, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. శింగనమల మండలం కల్లుమడి గ్రామంలోని చెన్నకేశవ ఆలయంలో ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి దంపతులు కార్తిక మాసం ద్వాదశిని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.





# టిడ్కో ఇళ్ల పేరిట దోపిడికి శ్రీకారం చుట్టింది చంద్రబాబు

## - మీడియా సమావేశంలో ఎమ్మెల్యే సిద్ధారెడ్డి



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

**కదిరి, నవంబర్ 24 ప్రభాతవార్త**

టిడో ్క ఇళ్ల అభివృద్ధి వెనుక ఎంత దోపిడి ఉందో ప్రజలందరికీ తెలుసని కేంద్రం ఇచ్చిన డబ్బుతో నిర్మాణాలు చేపడుతూ దానిపై పేదల రక్తం పిండి వసూలు చేయడానికి చంద్రబాబు శ్రీకారం చుట్టారని కదిరి ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి ఆరోపించారు. శుక్రవారం మున్సిపాలిటీలోని 5వ వార్డులో వైసీపీ నాయకులు ప్రణీత్‌రెడ్డి కార్యాలయంలో ఎమ్మెల్యే మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మొండి గోడల ను చూపించి మేము అభివృద్ధి చేశామంటూ టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్ చేసిన వ్యాఖ్యలపై ఎమ్మెల్యే ఫైర్ అయ్యారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులతో మంజూరు చేసిన ఇళ్లను తాము మం జూరు చేశామని, చంద్రబాబు చెప్పుకుంటూ ఒక్కొ స్క్వైర్ ఫీట్‌కు రూ.1200 కట్టాల్సి ఉండగా సుమారు 2500 వరకు 24 నెలల కాలం చెల్లించే విధంగా పేదలను నిలువు దోపిడి చేశారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ముఖ్యమంత్రి జగన్ పేదలను ఆదుకోవాలన్న ఆలోచనతో పేదలపై భారం లేకుండా పూర్తిగా ప్రభుత్వం ఉచితంగా ఇవ్వాలన్న లక్ష్యంతో ఒక్కొక్కటిగా పూర్తి చేసి త్వరలోనే లబ్దిదారులకు అప్పగిస్తామన్నారు. 300 స్క్వైర్‌ఫీట్ తీసుకున్న ప్రతి పేద వాడికి ఉచితంగా పంపిణీ చేయడానికి ప్రభుత్వం పూనుకుందన్నారు. కదిరి నియోజకవర్గంలోని 25 సచివాలయ పరిధిలో రూ.25 కోట్లకుపైగా గడిచిన నాలుగున్నరేళ్ల కాలంలో లబ్దిదారుల ఖాతాల్లో నేరుగా వేయడం జరిగింద న్నారు. 93 సచివాలయాల పరిధిలో దాదాపు 2వేల కోట్లకుపైగా డిబిటి ద్వారా సంక్షేమ పథకాలకు సంబంధించి వేయడం జరిగిందన్నారు. జగనన్న ఆసరా, అమ్మఒడి, చేయూత, పెన్షన్లు, 25 సంక్షేమ పథకాలకు ఇంత పెద్ద మొత్తంలో అందించామన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చొరవతోనే ఎన్ఆర్‌జిఎస్ కింద నాడునేడు భవన నిర్మాణాలకు రూ.5 కోట్లు ఖర్చు చేశామన్నారు. అయితే నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ కందికుంట వెం కట ప్రసాద్ రోజూ ఒక అపద్ధపు మాటలు సొల్లుకబుర్లు చెబుతున్నారని విమర్శి ంచారు. వారి ప్రభుత్వంలో నిధులు మంజూరు చేసినట్లు మాట్లాడు తున్నా రని మరి అప్పట్లో నిర్మాణాలు ఎందుకు చేపట్టలేదని ఆయన విమర్శి ంచా రు. సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పరికి నజిమున్నీసా సాధిక్, పట్టణ అధ్యక్షులు జీలాన్, వైసీపీ నాయకులు ప్రణీత్‌రెడ్డి, కౌన్సిలర్లు ఫయాజ్, రంగారెడ్డి, ఖాసీం వలి, మహ్మద్, ఆవుల స్వామిలు పాల్గొన్నారు.

02ATP27_02ATP27.qxd 24-11-2023 PM 10:48 Page 1



## ఘనంగా తులశంబాదేవి బ్రహ్మరథోత్సవం

లేపాక్షి, నవంబర్ 24 ప్రభాతవార్త


బ్రహ్మరథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం


అమ్మవారిని అలంకరించిన దృశ్యం

మండలంలోని గోపిదేవరపల్లి గ్రామంలో వెలసిన తులశంబాదేవి బ్రహ్మరథోత్సవం భక్తజన సందోహం నడుమ శుక్రవారం ఘనంగా జరిగింది. తులశంబ ఆలయంలోఉదయం అమ్మవారికి దీపారాధన, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మహాగణపతిపూజ, స్వస్తివాచన, మాతృకార్యాజపము, పంచగవ్య రక్షబంధనము, కలశస్థాపన గణపతి ఆదిత్యాది నవగ్రహ హోమము, తులసి ఆవాహన, ఆరాధన, పంచామృతాభిషేకము, రుద్రార్చన, మహాగణపతి, నవగ్రహా, తులసి స్తోత్ర హోమాలు, అనంతరం మహాపూర్ణాహుతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కీలు గుర్రాలు, మరబొమ్మలు, గురవప్పలు, మేళతాలతో నృత్యాలతో ముందు నడవగా అమ్మవారి బ్రహ్మరథోత్సవం భక్తుల నడుమ కన్నులపండువగా ముందుకు సాగింది. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం మహిళలచే అమ్మవారికి కార్తీక దీపోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రాత్రి నిర్వహించిన సాసులు చిన్నమ్మ పౌరాణిక నాటకం భక్తులను అలరించింది. ఈ పూజా కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జ్ శ్రీనివాసులు, అంబికా లక్ష్మినారాయణ, టిడిపి మండల కన్వీనర్ జయప్ప, సిరివారం కృష్ణప్ప, నాయకులు మారుతి ప్రసాద్, నాగలింగారెడ్డి, ఆనంద్‌కుమార్, ఈడిగ రమేష్, వైకాపా నాయకులు మండల కన్వీనర్ నారాయణస్వామి, జెడ్‌పిటిసి బాణాల శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక సర్పంచు శ్రీనివాసులు, నేత్రావతి, మండల అగ్రికల్చర్ బోర్డు చైర్మన్ ప్రభాకర్, ఎంపిటిసి మంజునాథ్, లేపాక్షి సర్పంచు ఆదినారాయణ, నీరుగంటి సన్నాయియప్ప, గోవిందు, శంకరప్ప, మండలంలోని నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్‌యాత్ర జిల్లా కన్వీనర్‌గా మేడికుర్తి హరి ఎంపిక

లేపాక్షి, నవంబర్ 24 ప్రభాతవార్త


మేడికుర్తి హరిని సత్కరిస్తున్న బిజెపి నాయకులు

భారతీయ జనతాపార్టీ రాష్ట్ర నాయకులు మేడికుర్తి హరిని కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ యాత్ర జిల్లా కన్వీనర్‌గా ఎంపిక చేసింది. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వికసిత్ భారత్‌యాత్ర జిల్లా కన్వీనర్‌గా ఎంపికైన మేడికుర్తి హరిని లేపాక్షి బిజెపి నాయకులు శుక్రవారం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు బద్రి, అసెంబ్లీ కో కన్వీనర్ శివప్ప, నగేష్‌స్వామి, మండల ప్రధాన కార్యదర్శి నరసింహమూర్తి, సోషియల్ మీడియా జిల్లా కన్వీనర్ అశోక్, వార్డు మెంబర్ శంకర్, నాగరాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కన్స్యూమర్‌కేసులు ఆన్‌లైన్‌లో ఫైల్ చేయవచ్చు

కళ్యాణదుర్గం టౌన్, నవంబర్ 24 ప్రభాతవార్త


ప్రసంగిస్తున్న చల్లా కిషోర్ చౌదరి

వినియోగ దారుల హక్కుల పరిరక్షణ చట్టం 2019 వజ్రాయుధం లాంటిది. అనంతపురం జిల్లా కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ డైరెక్టర్, రాష్ట్ర ఉత్తమ వినియోగ, సామాజిక సేవా అవార్డు గ్రహీత చల్లా కిషోర్ చౌదరి అనంతపురం జిల్లా సివిల్ సప్లై కలెక్టర్ జిల్లా పౌర సరఫరాల అధికారి ఆదేశాల మేరకు రానున్న జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సులో భాగంగా కళ్యాణదుర్గం మండలం విటలంపల్లి గ్రామంలోని మహిళా సంఘము వారు ఏర్పాటు చేసిన సమావేశ:లో చల్లా కిషోర్ చౌదరి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ.. ఈ మధ్య కాలంలో ఆన్‌లైన్‌లో, అమెజాన్ ప్లిప్‌కార్డు తదితర వాటిల్లో వస్తువులను కొనుగోలు చేసే క్రమంలో తక్కువ రేటు ఉన్న వస్తువులు పంపడం, డూప్లికేట్ వస్తువులు ఇవ్వడం, ఒక్కొక్క సారి ఆర్డర్‌లో వస్తునే ఉండకుండా ఖాళీ రావడం ఆన్‌లైన్ పేమెంట్స్, ఈ కామర్స్ ద్వారా జరిగే ఎలాంటి మోసాలను అరికట్టడంలో ముఖ్యంగా ఇలాంటి కేసులు వేయానికి అబ్రాంచ్ ఆఫీస్ జిల్లాలో లేకున్నా కన్స్యూమర్ కమిషన్‌లో కేసు ఫైల్ చేసే అవకాశం 2019 చట్టం సవరణ ద్వారా కలిగిందని కమిషన్‌కు అందరు వెళ్లే పని లేకుండా ఆన్‌లైన్‌లో కమిషన్‌లో కేసు ఫైల్ చేయవచ్చునరని జిల్లా కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ డైరెక్టర్ చల్లా కిషోర్ చౌదరి, మహిళలకు, విద్యార్థినులకు, గ్రామంలోని పెద్దలకు అవగాహన కల్పించి ఈ చట్టాన్ని చుట్టంగా ప్రజలు భావించి వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యరకమంలో జిల్లా వినియోగ దారుల సంఘాల సమాఖ్య గౌరవాధ్యక్షులు చల్లా రాజశేఖర్‌చౌదరి, మహిళా సంఘ అధ్యక్షురాలు సెలిన చౌదరి, జర్నలిస్టు లింగ ప్రసాద్, రో జ్లీ రాజేష్, మురలీ, బాబా తదితరులు పాల్గొన్నారు.

## కళశస్థాపన,పూర్ణాహుతితో ముగిసిన నూతన ఆలయ ప్రవేశకార్యక్రమం

బ్రహ్మసముద్రం నవంబర్ 24 ప్రభాతవార్త,




మండలంలోని పడమటి కోడిపల్లి గ్రామంలో గత మూడురోజులుగా నూతన అలయ,కళశస్థాపన కార్యక్రమం శుక్రవారం తెల్లవారుజామున బింభస్థాపన, ప్రతిష్టాంగహోమము,నేత్రోన్మిలనం హోమాలతో ప్రత్యేపూజలు జరిపిన అనంతరం శ్రీ అరూడ చన్నమల్లేశ్వరస్వామి మఠం సీతాదిపతి సూగేపల్లి వారిని మేళతాళాలతో ఊరేగింపుగా సత్కరించిన అనంతరం కళశస్థాపన 9.30 నిమిషాలకు జరిపిన అనంతరం పూర్ణాహుతి,మహామంగళహారతి అనంతరం భక్తులకు అన్నతంతర్పణం కార్యక్రమంలో నూతన అలయ కళశస్థాపన కార్యక్రమం ముగించిన గుడిపెద్దలు.

## గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు


సన్మానం చేస్తున్న దృశ్యం

**అమరాపురం, నవంబర్ 24,ప్రభాతవార్త:** సత్య సాయి జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు కరిదాసనహట్టి కాంత రాజు వేడుకల్లో పాల్గొన్నారు.రోళ్ల మండలం గుంతకల్లు హట్టి గ్రామానికి చెందిన జిసి ఈరన్న బెంగళూరులో నిర్మంచిన నూతన గృహప్రవేశానికి సత్యసాయి జిల్లా అధ్యక్షులు కాంతరాజు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు.ఈ సందర్బంగా ఈరన్న దంపతులు కాంతరాజును ఘనంగా సన్మాణం చేశారు.ఈ కార్యక్రమంలో హిరేతుర్పి పురుషోత్తం యాదవ్,చిత్తయ్య,రమేష్,సిద్ధేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఆంజినేయస్వామిని దర్శించుకున్న మాజీ మంత్రి

బొమ్మనహాళ్, నవంబర్ 24 ప్రభాతవార్త:


స్వామివారిని దర్శించుకుంటున్న మాజీ మంత్రి కాలవ

మండలంలోని నేమకలు గ్రామంలో ప్రసిద్ది చెందిన నేమకల్లు శ్రీ ఆంజినేయస్వామిని కార్తీక శుక్రవారం సందర్భంగా మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం గ్రామంలో తెదేపా నాయకులతో మాట్లాడుతూ బాబుష్యూరిటి భవిష్యత్తు గ్యారెంటి కార్యక్రమాన్ని శ్రీఘంగా వేగవంతంచేసి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని ఆయన తెలిపారు. చంద్రబాబు ఇచ్చిన ప్రతిహామీని రాబోయే ఎన్నికల అనంతరం తీరుస్తామని, కావున ప్రతిఒక్కరు తెదేపా అధిక మెజార్టీతో గెలిపించాల్సిన బాధ్యత తెదేపా నాయకులపై ఉందని ఆయన సూచించారు. క్లసర్‌కన్వీనర్లు, యూనిట్ ఇన్‌చార్జీలు ప్రతిఒక్కరు వేగవంతంగా పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల కన్వీనర్ బలరామిరెడ్డి, సింగల్‌విండో మాజీ అధ్యక్షులు కొత్తపల్లి మల్లికార్జున, మాజీ జడ్పిటిసి కుమ్మరి మల్లికార్జున, మాజీ కన్వీనర్ చలపతి, సీనియర్ నాయకులు తిమ్మరాజు,పయ్యావుల అనిల్, సొల్లాపురం బాబు, ఎస్పీ నాగరాజు, బిసిసెల్ ఉపాధ్యక్షులు కేశప్ప పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు

బొమ్మనహాళ్, నవంబర్ 24 ప్రభాతవార్త:

మండలంలోని చంద్రగిరీ గ్రామంలో వివాహానికి హాజరై వధూవరులను మాజీ మంత్రి, టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు శుక్రవారం ఆశీర్వదించారు. తెలుగుదేశం పార్టీ నాయకుడు, మాజీ ఎంపిటిసి చంద్రారెడ్డి కుమారుడి వివాహానికి హాజరైయారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ బలరామిరెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు కొత్తపల్లి మల్లికార్జున, తిమ్మరాజు, మాజీ జడ్పిటిసి కుమ్మరి మల్లికార్జున, మాజీ కన్వీనర్ చలపతి, బిసి సెల్ ఉపాధ్యక్షుడు కేశప్ప తదితరులు పాల్గొన్నారు.

## కూలిపోయిన వంతెనను త్వరగా నిర్మించండి.. బిజెపి మండల అధ్యక్షులు మల్లయ్య చౌదరి.

కణేకల్లు, నవంబర్ 24 ప్రభాతవార్త:


బ్రిడ్జిని పరిశీలిస్తున్న బిజెపి నాయకులు.

కణేకల్లు మండలం శ్రీ చిక్కణ్ణేశ్వర వడియార్ చెరువు కట్ట దగ్గర బ్రిడ్జి గత రెండు రోజుల క్రితం కూలీపోవడం ఈ ప్రమాదం వలన కణేకల్లు నుండి గంగలాపురంకు పోవు వారికి చెరువు కట్ట కింద రైతులకు చాలా సమస్యగా మారింది. రైతులు పండించిన పంటను ఇంటికి తీసుకురావడానికి ఈ బ్రిడ్జి ఒక్కటే ఆధారం. రైతులను దృష్టిలో ఉంచుకొని ఈ బ్రిడ్జిని తొందరగా ముగించాలని మార్గం చూపాలని కణేకల్లు బిజెపి నాయకులు మండల అధ్యక్షులు మల్లయ్య చౌదరి తదితరులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బిజెపి మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాలనుండి హెచ్చెల్సీ ఆధునీకరణపేరుతో పనులు పూర్తి చేయకుండా గత ప్రభుత్వం నేటి ప్రభుత్వాలు చిన్నచూపు చూడటం వాళ్లని ఇలా గంగలాపురానికి పోవు రహదారి కూలీపోవడం వలన రైతులు, విద్యార్థులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి తక్షనమే ఈ బ్రిడ్జి నిర్మాణం వరకు అయినా తాత్కాలికంగా ప్రజలకు ఇబ్బందులు లేకుండా బ్రిడ్జిఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం హనకనహాళ్ గ్రామం మరియు సొల్లాపురం గ్రామంలో బిజెపి బూత్ కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబాపురం ఎర్రిస్వామి, కణేకల్లు మండల అధ్యక్షుడఉ మల్లయ్యచౌదరి, మండల ప్రధాన కార్యదర్శి నాగభూషణ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి పైప్‌లైన్‌ను ధ్వషం చేసిన దుండగులు...

రాయదుర్గం రూరల్, నవంబర్ 24 ప్రభాతవార్త:


పాఠశాల తాగునీటి పైపును ధ్వషంచేసిన దుండగులు

మండలంలోని మల్లాపురం గ్రామంలో మండల ప్రజా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు తాగునీటిపైపులను ధ్వషం చేయడంతో పాటు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు గ్రామస్థుల్లో ఆందోళన నెలకొంది. దుండగులు పైపులను కత్తరించి తీసుకెళ్లినందున పాఠశాలలో తాగునీటికి తీవ్ర ఇబ్బందులకు చిన్నారులు గురైయ్యారు. పాఠశాల ప్రాంగణంలో అసాంఘిక కార్యకలాపాలు ఎక్కువకావడంతో ఏక్షణంలో ఏమి జరుగుతుందో అని భయాందోళనకు స్థానికులు గురవుతున్నారు. దినిని సంబంధిత అధికారులు పరిశీలించి దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు, పాఠశాల అధ్యాపకులు కోరుతున్నారు.

## డిసెంబర్ 8 నుండి జరిగే నిరవదిక సమ్మెను జయప్రదం చేయండి.. జిల్లా అధ్యక్షురాలు శకుంతల..

రాయదుర్గం, నవంబర్ 24 ప్రభాతవార్త:


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షురాలు శకుంతల..

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్ల సమస్యల పరిష్కారానికి ప్రాజెక్ట్ కార్యాలయం కేంద్రంలో నిర్వహిక సమ్మెను నిర్వహిస్తున్నట్లు ఏపి అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు శకుంతల పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రాజెక్టులో వర్కర్లతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని తెలిపారు. అంగన్వాడీ వర్కర్ల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని మండిపడ్డారు. స్వయంగా ముఖ్యమంత్రి అంగన్వాడీలకు ఇచ్చినటువంటి హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరమన్నారు. అందుకే తప్పని పరిస్థితుల్లో అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు తమ సమస్యలు పరిష్కారం కోసం ఈ నిరవధిక సమ్మెను చేయాల్సి వస్తుందని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అంగన్వాడీలకు తెలంగాణ రాష్ట్రంలలో ఇస్తున్నటువంటి వేతనాన్ని అదనంగా రూ.1000పెంచాలని, సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ రెండు లక్షల రూపాయలు ఇవ్వాలని, అంగన్వాడీలను ఉద్యోగులుగా గుర్తించాలని, ఐసిడిఎస్ సంస్థను ప్రైవేటుపరం చేసే ఆలోచనను విరమించుకోవాలని తదితర డిమాండ్లను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ వర్కర్లు చేసినటువంటి సమ్మెకు అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలు మరియు ప్రజలఉ తమ యొక్క సంపూర్ణ మద్దతును తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి బి.మల్లికార్జున, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బంగిశివ, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్ సీనియర్ రాయదుర్గం ప్రాజెక్టు కార్యదర్శి మేరీ, నాయకురాలు రాధా, మెహ్రూన్, గోవిందమ్మ, ఏ.రుద్రమ్మ, హెచ్.రుద్రమ్మ, అనురాధ, కృష్ణవేణి, రూప, చంద్రకళ మరియు అంగన్వాడీ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న పాలనతోనే ఏపి సుభిక్షం


ప్రసంగిస్తున్న వైసిపి నేత గుడ్డంపల్లి వేణురెడ్డి

హిందూపురం, నవంబర్ 24 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అంటే రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా వుండడానికి అని వైసిపి నియోజక వర్గం ముఖ్యనేత గుడ్డంపల్లి వేణురెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని ఆబాద్‌పేటలో శుక్రవారం జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్‌చైర్‌పర్సన్ ఇంద్రజ, పట్టణ కన్వీనర్ సాదిక్, కాణిపాకం ఆలయ డైరెక్టర్ రవీంద్రుడు, బెస్త కార్పోరేషన్ డైరెక్టర్ లక్ష్మినారాయణ, కౌన్సిలర్లు ఇర్షాద్, అయుబ్‌ఖాన్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**చౌళూరులో..** మండలంలోని చౌళూరు సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నియోజకవర్గం ఇన్‌చార్జ్ దీపికావేణు హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకురాలు మధుమతిరెడ్డి, ఎంపిపి రత్నమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత గుండె,కంటి వైద్యంను సద్వినియోగం చేసుకోండి -సర్పంచ్

బ్రహ్మసముద్రం నవంబర్ 24 ప్రభాతవార్త,

మండలంలోని పడమటి కోడిపల్లి గ్రామ పంచాయితీలోని పోబ్బర్లపల్లి గ్రామంలో ఛేంజ్‌ఫర్ షోసైటీ టీం వారిచే ఉచిత గుండె,కంటి వైద్యంను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ మమత గంగాధర ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.పోబ్బర్లపల్లి గ్రామంలో ఈ నేల 28 తేదీ మంగళవారం పాఠశాల అవరణలో జరిగే ఉచిత కంటి,గుండె సంభందిత వైద్యంను ప్రజలు సద్వియోగం చేసుకోవాలని తెలిపారు

## నేడు డయల్ యువర్ ఆర్ఎం

పుట్టపర్తిటౌన్, నవంబర్ 24, ప్రభాతవార్త

ఎపిఎస్‌ఆర్‌టిసిలో జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను డయల్ యువర్ ఆర్ఎం పేరిట నిర్వహించే కార్యక్రమంలో జరుపవచ్చని జిల్లా ప్రజా రవాణ అధికారి మధుసూధన్ తెలిపారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ శనివారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు డయల్ యువర్ ఆర్ఎం కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఆర్‌టిసి రవాణకు సంబంధించి సమస్యలు, సలహాలు, సూచనలను తెలియజేవచ్చని ఆయన తెలిపారు. ముఖ్యంగా బస్సుల కొర, సమయ పాలన, ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలను ఫోన్‌ద్వారా తెలియజేవచ్చన్నారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు వినియోగించుకొని సమస్యలను పరిష్కరించుకోవాలని ఫోన్ నెంబర్ 9959225662 కు ఫోన్ చేసి తెలుపవచ్చన్నారు.

## కళాశాల వార్షి బడ్జెట్ నిర్వహణపై ప్రిన్సిపాళ్ళకు శిక్షణ


వార్షిక బడ్జెట్‌పై శిక్షణ నిర్వహిస్తున్న దృశ్యం

కొత్తచెరువు, నవంబర్ 24, ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వం, ప్రైవేటు, ఎయిడెడ్,కస్తూరిబా, బిసి, ఎస్‌సి, ఎస్‌టి వెల్ఫేర్, ప్లస్ 2 కళాశాలకు చెందిన ప్రిన్సిపాళ్ళకు వార్షిక బడ్జె నిర్వహణపై శిక్షణ ఇచ్చినట్లు ఆర్ఐ సురేష్‌బాబు తెలిపారు. కొత్తచెరువు మండల కేంద్రంలోని శ్రీసత్యసాయి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం 2024-25 విద్యా సంవత్సరం యొక్క వార్షికబడ్జెట్‌పై ఒకరోజు శిక్షణా కార్యక్రమం ప్రిన్సిపాల్‌కు నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని సమగ్రశిక్ష అధికారి ఆనంద్‌బాబు ఆధ్వర్యంలో శిక్షణనిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాళ్ళకు వచ్చిన అనుమానాలను అక్కడికక్కడే నివృత్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిఇఓ రఘునాథ్ రెడ్డి, స్థానిక కళాశాల ప్రిన్సిపాల్ చంద్రమౌళి, అన్ని జిల్లాల ప్రిన్సిపాళ్ళ పాల్గొన్నారు.

## మహిళపై కత్తితో దాడి

### - భూ సమస్యపై రెండు కుటుంబాలు ఏకమై మహిళపై కట్లతో, ఇను రాడ్లతో దాడి


దాడిలో గాయపడిన మహిళ

కుందుర్పి, నవంబర్ 24 ప్రభాతవార్త

మండలం అపిలేపల్లి గ్రామంలో శుక్రవారం ద్రాక్షాయిని తనపొలంలోకి వెళ్తుండగా అదే గ్రామానికి చెందిన ఆదినారాయణ, హనుమంతరాయుడు వారి కుటుంబ సభ్యులతో కలిసి దాడి చేశారు. వివరాలిలా ఉన్నాయి. గతంలో 2017 సంవత్సరంనుంచి ఆరు సంవత్సరాలుగా భూమి విషయమై ద్రాక్షాయని భర్త తిమ్మప్పపై దాడులు నిర్వహిస్తున్నారు. ఈ విషయంపై దాడులు నిర్వహిస్తున్నారు. ఈ విషయంపై సుమారు నాలుగు కేసులు ఆదినారాయణ హనుమంతరాయుడుపై ఉన్నాయి. అయితే గ్రామపెద్దలు పోలీసులు ఎనినర్లు పంచాయితీచేసి వారికిచెప్పినా వారువినకుండా శుక్రవా రం పొలంలోకివెళ్తున్న ద్రాక్షాయనిపై హనుమంతురాయుడు, ఆదినారాయణ కుటుంబ సభ్యులతో కలిసి చెట్ల పొదల్లో దాక్కొని ఆమెపై ఒక్కసారిగా రాడ్లతో, కట్టలతో దాడి చేయడంతోపాటు ఆదినారాయణ కత్తితో ఆమెను గాయపరిచారు. ఈ విషయం తెలుసుకున్న భర్త తిమ్మప్ప తన బంధువులతో కలిసి సంఘటన స్థలానికి చేరుకుని ఆమెను రక్షించి అక్కడి నుంచి కళ్యాణదుర్గం ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్సలు చేయించారు. ఈ విషయం తెలుసుకున్న కుందుర్పి పోలీసులు బాధితురాలు వద్దకు చేరుకుని ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## బడుగు బలహీన వర్గాల అశాజ్యోతి మన జగనన్న - ఎంపిపి

బ్రహ్మసముద్రం నవంబర్ 24 ప్రభాతవార్త,

మండలంలోని గుండిగానిపల్లి సచివాలయంలో వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమం సర్పంచ్ సుజాతమ్మ అధ్యక్షతన సంక్షేమ పథకాల బోర్డును ప్రారంభించిన అనంతరం ఎంపిపి కంభం చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాఅశాజ్యోతి మన జగనన్న అని అన్నారు.అంద్రాకు జగన్ ఎందుకు సీయం కావాలి అంటే ప్రజల ఇబ్బందులు కలుగకుండా వందశాతం మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చిన జగన్ రాబోపే తరాలకు వారదిగా నిలిచి ప్రజలకు మరింతసేవలు అందించాలంటే మళ్ళీ జగన్‌ను గెలిపించుకోవాలని ప్రజలకు వివరించారు.అనంతరం కన్వినర్ బసవరాజు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ప్రజలకు సంక్షేమఫలాలు అందాలంటే నాయకులు,జన్మభూమి కమిటీని కలవవలసిందని వైసిపి ప్రభుత్వం అర్హులైతే వాలెంటీరు,సచివాలయ సిబ్బంది అర్హులైన వారిని గుర్తించి సంక్షేమ ఫలాలు అందిస్తారని అన్నారు,అనంతరం ఇంటి దగ్గరకువెళ్ళి ప్రజలకు అందిన సంక్షేమఫలాల బుక్‌లెట్‌లను ప్రజలకు అందించి వైసీపి ప్రభుత్వం మన జగనన్న చేసిన కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఏట నందకిశోర్,పంఛాయితీ కార్యదర్శి అనీల్‌కుమార్,కార్యకర్తలు పాలబండ్ల చంద్రశేఖర్,అయ్యన్న,జిన్నా మల్లికార్జున,తదితరులు కార్యకర్తలు,సచివాలయ సిబ్బంది,వాలెంటీర్లు తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిపరంగా మాజీ మంత్రి శ్రీరాములు ప్రచారం

బళ్లారి, నవంబర్24, ప్రభాతవార్త;


తెలంగాణ ఎన్నికల్లో గద్వాల క్షేత్రం బీజేపీ అభ్యర్థి శివారెడ్డిపరంగా బళ్లారికి చెందిన మాజీ మంత్రి శ్రీరాములు ప్రచారం చేపట్టినప్పటి దృశ్యం

ఈనెల 30వ తేదీన జరగనున్న తెలంగాణ రాష్ట్రం ఎన్నికల రణరంగం తారా స్థాయికి చేరుకుంది. ఈ నేపథ్యంలో ఎన్నికల బరిలో తమ పార్టీల అభ్యర్థుల్ని గెలిపించుకునేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ తదితర పార్టీలకు చెందిన ప్రముఖులు, జాతీయస్థాయి నాయకులు తెలంగాణలో తిష్టవేసి విస్తృత ప్రచారం చేపట్టిన సంగతి తెలిసిందే. కర్ణాటక రాష్ట్ర బీజేపీ ప్రముఖ నాయకుడు, మాజీ మంత్రి బళ్లారికి చెందిన బి.శ్రీరాములు కూడా గద్వాల నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి శివారెడ్డిపరంగా ప్రచారంలో పాల్గొని ఇంటింటికి వెళ్లి ఓటర్‌లను అభ్యర్థిస్తూ బీజేపీకి ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఇదే సందర్భంలో నియోజకవర్గంలో ప్రచార సభల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంలో బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డి.కె.అరుణ, పార్టీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, వాల్మీకి సమాజానికి చెందిన నాయకులు, ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈశాన్య పట్టభద్రుల ఎన్నికలు..... ఓటర్ల జాబితా ప్రకటన

### - ఆక్షేపణలకు డిసెంబర్ 9వ తేదీ వరకు అవకాశం.... ఏడీసీ మహ్మద్‌జుబేరా

బళ్లారి, నవంబర్24, ప్రభాతవార్త;


పత్రికాగోష్టిలో మాట్లాడుతున్న అదనపు జిల్లాధికారి మహ్మద్‌జుబేరా

కర్ణాటక ఈశాన్య పట్టభద్రుల క్షేత్రం ఎన్నికలు-2024కు సంబంధించి ఈనెల 27వ తేదీన ఓటర్ల జాబితాను ప్రకటించినట్లు, దీనికి సంబంధించి ఏదైనా ఆక్షేపణలు ఉంటే డిశంబర్ 9వ తేదీ వరకు ఫిర్యాదులకు అవకాశం కల్పించినట్లు అదనపు జిల్లాధికారి మహ్మద్‌జుబేరా తెలిపారు. జిల్లాధికారి కార్యాలయం సభా భవనంలో ఈశాన్య పట్టభద్రుల క్షేత్రం ఎన్నికలకు సంబంధించి ఏర్పాటు చేసిన పత్రికాగోష్టిలో మాట్లాడిన ఆయన ఈసారి జిల్లాలో 17,737 అర్జీలు స్వీకరించినట్లు, ఇందులో 11,061 పురుషులు, 6,658 మహిళలు, ఇతరులు 4 అర్జీలు స్వీకరించినట్లు పేర్కొన్నారు. ఓటర్ల జాబితాలో పేర్లు నమోదు చేసుకునేందుకు 17,723 అర్జీలు సక్రమంగా ఉన్నట్లు, 14 అర్జీలు మాత్రం తిరస్కరించినట్లు తెలిపారు. ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు 2020 నవంబర్ 1వ తేదీకి ముందుగానే గ్రాడ్యుయేట్లు అయ్యి ఉండాలి, తిరస్కరించిన అర్జీలలో 2020 నవంబర్ 1వ తేదీ తర్వాత డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థుల నుంచి వచ్చినందున కమీషన్ ధ్రువపరిచిన విద్యా అర్హత లేని కారణంగా వారి అర్జీలను తిరస్కరించినట్లు వివరించారు. దరఖాస్తుదారులు ప్రకటించిన ఓటర్ల జాబితాకు అభ్యంతరాలు ఉంటే డిశంబర్ 9వ తేదీలోగా వినతి పత్రాలు అందజేయవచ్చునని, తమ పరిధిలోని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వెళ్లి వినతి పత్రాలు అందజేయవచ్చు. తుది ఓటర్‌ల జాబితాను డిశంబర్ 30వ తేదీన ప్రకటించడం జరుగుతుంది. గత సంవత్సరం మొత్తం 11 వేల మంది ఓటర్లు ఉండగా, ఈసారి జిల్లా యంత్రాంగం, జిల్లా పంచాయతీలు సంయుక్తంగా వివిధ జాగృతి కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించడంతో ఓటర్ల ప్రమాణశాతం పెరిగింది. ఇంకా ఓటర్ల జాబితాలో పేర్ల నమోదుకు అవకాశం ఉన్నట్లు, 2024 జనవరి 1వ తేదీ నుంచి నామినేషన్ల దాఖలు చేసే చివరితేదీ వరకు అర్జీలు చేసుకోవచ్చునని తెలిపారు. ఈ సందర్భంలో జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరూ విద్యావంతులైతే సమాజాభివృద్ధి..!

### -అవగాహన సదస్సులో ప్రొఫెసర్ ఎం.ఎల్.ఎస్.దేవకుమార్

ఉరవకొండ, నవంబర్ 24 ప్రభాతవార్త


కార్యక్రమంలో మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ


విద్యార్థిని కె.శిరీషను సన్మానిస్తున్న దృశ్యం

ప్రతి ఒక్కరూ విద్యావంతులైతే సమాజం కూడా అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర ప్రభుత్వ బోర్డ్ ఆఫ్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ త్రూ ఎడ్యుకేషన్ సెక్రెటరీ, సీఈఓ ప్రొఫెసర్ ఎం.ఎల్. ఎస్. దేవకుమార్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్య ద్వారా సామాజిక అభివృద్ధి అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ అధ్యక్ష తన జరుగగా ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎం.ఎల్.ఎస్.దేవకుమార్ మాట్లాడుతూ విద్యార్థులు కమ్యూనిటీ సర్వీసెస్‌లో విరివిగా పాల్గొని సామాజిక సమస్యలను అధ్యయనంచేసి ప్రాజెక్టుల రూపంలో ఎలాసమర్పించాలో వివరించారు. డా॥జి.రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు విద్యను అభ్యసిస్తూనే సమాజంతో కలిసి పనిచేయడానికి సిద్దంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎన్.కె.అరుణజ్యోతి, ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ డా॥కె.యం.రాజేష్, ఎన్ఎస్ఎస్ పీఓ ఎన్.ఎ.అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

**బంగారు పతకం విజేత కె.శిరీష్‌కు సత్కారం :** సత్యసాయి 98వ జయంతోత్సవాలను పురస్కరించుకొని సత్యసాయి సంస్థలు నిర్వహించి వ్యాసరచన పోటీల్లో రాష్ట్రస్థాయిలో బంగారు పతకం సాధించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ (ఎంఎస్‌సీఎస్) తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని కె.శిరీషను ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ, ఇతర అధ్యాపకులు అభినందించి ఘనంగా సత్కరించారు. శిరీష్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్‌గా కూడా సేవ చేస్తోందని భవిష్యత్తులో మరిన్ని పోటీల్లో ఆమె రాణించాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీఓలు డా॥బి.వెంకటరాముడు, ఎన్.ఎ.అల్తాఫ్, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

03ATP24_03ATP24.qxd 24-11-2023 PM 11:09 Page 1



# రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే సిఎం జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యం

## జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,అధికారులు.



వైద్య పరీక్షలు చేయించుకున్న వారికి మందులు అందజేస్తున్న దృశ్యం



ఆరోగ్య సురక్షను విజయవంతం చేసిన డాక్టర్లను సన్మానించిన ప్రజాప్రతినిధులు

అనంతపురం రూరల్,నవంబర్ 24 ప్రభాతవార్త:

రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే సిఎం జగన్ మోహన్‌రెడ్డి లక్ష్యమని ప్రజాప్రతినిధులు,అధికారులు తెలిపారు. శుక్రవారం అనంత రూరల్ మండలం ఉప్పరపల్లి గ్రామంలో అధికారులు జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఈ కార్యక్రమానికి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తాటిచెర్ల నాగేశ్వ రరెడ్డి, ఎంపిపి వరలక్ష్మి ఈశ్వరయ్య,వైఎస్ ఎంపిపి చియ్యేడు కృష్ణారెడ్డి,మండల కన్వీనర్ గోవిందరెడ్డి, జెడ్పీటిసి చంద్రకుమా ర్,సర్పంచ్ సావిత్రి శ్రీనివాసులు, మండల ప్రత్యేక అధికారి మల్లికార్జున, ఎంపిడిఓ వై.పుల్లయ్య హజరైయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం వైద్యానికి పెద్ద పీట వేస్తోంది.ఇందులో భాగంగా ఇప్పకే ప్రభుత్వం ఎన్నో విప్లవాత్మక చర్యలు చేపట్టారు.తాజాగా రాష్ట్ర వ్యాప్తంగా కనీవినీ ఎరుగనిరీతిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.మండల వ్యాప్తంగా ప్రతి ఇంటికి వైద్య సిబ్బంది సందర్శించి బీపి, షుగర్,లాంటి పరీక్షలు చేస్తూ వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి చికిత్స అంది వడంజరుగుతుండడంతో ప్రజల నుంచి విశేష స్పందన వస్తు గతంలో ఏ ముఖ్యమంత్రి ప్రజల ఆరోగ్యంపై ఇంత శ్రద్ద వహించలేదని జగనన్నకు రుణపడి ఉంటామంటూ హర్షం వ్యక్తం చేయడం జరుగుతుందన్నారు. ఈ క్యాంపులు 802 మందికి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి వారి అందరికి తగిన మందులు అందజేయడం జరిగిందని మండల వైద్యాధికారి మనోజ్ తెలిపారు. అనంతరం 45 రోజులు పాటు రూరల్ మండలంలో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులో వేల మంది ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్య సురక్షను విజయవంతం చేసిన డాక్టర్లు యుగంధర్, గంగాధర్, మనోజ్,బాల గణేష్, ప్రసాద్,సంధ్య,నందకిషోర్‌లను సాలువ కప్పి ఘనంగా ప్రజాప్రతి నిధులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో కక్కలపల్లి సర్పంచ్ గాండ్ల క్రిష్ణయ్య, ఉప్పరపల్లి గ్రామ ఉప సర్పంచ్ బండి రమాదేవి భాస్కర్, విజయభాస్కరరెడ్డి,పంచాయితీ కార్యదర్శి ప్రేమ్‌కుమార్,విఆర్‌ఓ జయప్రకాష్, వార్డు సభ్యులు, నాయ కులు,సచివాలయ కన్వీనర్లు, డాక్టర్లు,సచివాలయ ఉద్యోగులు,ఐసిడిఎస్ సిబ్బంది,ఆశావర్కర్లు,ఏఎన్‌ఎంలు, వలంటర్లీ,పంచాయితీ సిబ్బంది,కార్మికులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య విద్యార్థులచే ఘనంగా సేఫ్ ఆన్ రోడ్ ప్రోగ్రామ్



సేఫ్ ఆన్ రోడ్ ప్రోగ్రామ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 24 ప్రభాతవార్త

స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీలో గల శ్రీ చైతన్య రెసిడెన్షియల్ బాలికల పాఠశాల, పాములరాయి రె సిడెన్షియల్ క్యాంపస్ విద్యార్థిని విద్యార్థులు సేఫ్ ఆన్ రోడ్ ప్రోగ్రాంను హౌసింగ్ బోర్డులోగల ఆర్టిఓ ఆఫీస్ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎజియం. సుబ్బారెడ్డి జ్యోతి ప్రజ్వలనతో సేఫ్ ఆన్ రోడ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగా విద్యార్థులను ఉద్దేశించి రోడ్డు ప్రయాణం-భద్రత గురించి చిన్నారులకు అవగాహన కల్పించారు. అతి వేగం ప్రమాదానికి హేతువు అని రవాణా నిబంధనలు పాటిస్తూ గమ్యం చేరుకోవడం చాలా ముఖ్యమని, అతి వేగం వల్ల నియమాలు పాటించక పోవడం వల్ల ఎన్నో కుటుంబాలు అనాథలుగా అవుతున్నారు. ముఖ్యంగా యువత వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ కచ్చితంగా ధరించి నడపాలని, సాంఘీక శాస్త్రంలోని రోడ్డు నియమాలు-భద్రత అను సాధ్యాంశం క్షుణ్ణంగా అర్థం చేసుకుని నియమాలు మీరు పాటిస్తూ ఇతరులకు కూడా పాటింప జేసి బాధ్యతగా భావించి భారత పౌరు లైన ప్రతి విద్యార్థిని అని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీచైతన్య గర్ల్స్ రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్ సమీనాఖాన్, పాములరాయి ప్రిన్సిపాల్ ఇర్షాద్, అకాడమిక్ కోఆర్డినేటర్ రాధాకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ షమీనా, అకాడమిక్ కోఆర్డినేటర్ నాగభూషణ్, డీన్ సత్యనారాయణ, సి ఇన్‌చార్జ్ చంద్రమో హన్, డాన్స్ మాస్టర్లు పిఈటీలు, ఉపాధ్యాయుల బృందం పాల్గొని కార్యక్రమాన్ని విజయవ ంతం చేశారు.

## వాలీబాల్ టోర్నమెంట్‌కు పివికెకె ఐటి విద్యార్థిని ఎంపిక



విద్యార్థిని అంకితను అభినందిస్తున్న కళాశాల చైర్మన్ పల్లె కిషోర్

అనంతపురం, నవంబరు 24, ప్రభాతవార్త ప్రతినిధి

అనంతపురం పివికెకె ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ కంప్యూటరు సైన్స్ ఇంజినీరింగ్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి అంకిత సౌత్ జోన్ వాలీ బాల్ పోటీలకు ఎంపికయ్యింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బండి రమేష్‌బాబు మాట్లాడుతూ జెఎన్‌టియు అనంతపురం పరిధిలోని కళాశాల మధ్య ఈ నెల 19వ తేదీన కడపలోని కెఎస్‌ఆ ర్‌ఎం కళాశాలలో జరిగిన వాలీబాల్ పోటీలకు పివికెకె ఐటి విద్యార్థి ఎంపిక య్యింది. డిసెంబరులో తిరుపతిలోని పద్మావతి మహిళా విశ్వవిద్యాల యం లో జరుగు సౌత్ జోన్ టోర్నమెంట్లలో పాల్గొంటుందని తెలిపారు. ము న్ముందు మరిన్ని గొప్ప ఆశయాలు సాధించాలని దీవించారు. కళాశాల చైర్మన్ పల్లె కిషోర్ మాట్లాడుతూ క్రీడలను ప్రోత్సహించడంలో పివికెకె ఐటి ఎల్లప్పుడూ ముందు ంటుందని అన్నారు. వాలీబాల్‌లో మంచి ప్రతిభ కనపరచిన అంకితను అభినందిస్తూ క్రీడలలో తన లక్ష్య సాధనకు అవస రమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కోశాది .కారి సింధూర, ప్రత్యేక అధికారి శ్రీనివాసులురెడ్డి, యజమాన్య ప్రతినిధి శ్రీకాంత్‌రెడ్డి, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డాక్టరు భార్గవి, పీడీ ధనుంజయ, తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం స్వాధీనం



రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు

అనంతపురం, నవంబరు 24, ప్రభాతవార్త ప్రతినిధి

అనంతపురం ప్రాంతీయ నిఘా, అమలు అధికారి మునిరామయ్య ఆదేశాల మేరకు శుక్రవారం శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ మండలం వెంకటాపురం తండా గ్రామం జాతీయ రహదారి రోడ్డులో ఉన్న రబ్బరు ఫ్యాక్టరీ ముందర విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలలో అక్రమంగా రవాణా చేస్తున్న 11 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసు కున్నారు. వాహనాన్ని సీజ్ చేసిన విజిలెన్స్ అధికారులు జయపాల్‌రెడ్డి, మండల రెవెన్యూ అధికారులు వాటిని సిఎస్‌డిటి అధికారి ప్రభావతికి అప్పగించారు. బాధ్యులపై పోలీసుస్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదు చేశారు.

## హెచ్‌ఐవి, ఎయిడ్స్‌పై విద్యార్థులకు అవగాహన



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ సంగీతకుమారి

నార్పల రూరల్, నవంబర్ 24 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఉయ్యాలకుంటలో మహాత్మ జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ఎయిడ్స్ వారోత్స వాల సందర్భంగా అవగాహన గోడప త్రికలను శుక్రవారం ప్రిన్సిపాల్ సంగీతకుమారి విడు దల చేశారు. ఈ కార్యక్రమానికి ఏపిఎస్‌ఎసిఎస్ విజయవాడ డిఎంఆండ్‌హెచ్‌ఓ రెడ్ రిబ్బన్ డిఎపి పియు అనంతపురం, సత్యసాయి జిల్లాల అధికారుల ఆదేశాల మేరకు ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకుని మాస్ ఎడ్యుకేషన్ అండ్ ఆర్గనైజేషన్ సొసైటీ వారు గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు హెచ్‌ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెచ్‌ఐవి వ్యాధిగ్రస్తులకు ఎఆర్‌టి మందులు దొరుకుతా యన్నారు. హెచ్‌ఐవి సోకిన గర్భవతి నుండి బిడ్డకు రాకుండా మందులు ఉపయోగించి రక్షించవచ్చన్నారు. అనంతరం పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్ పి.జగన్నాథ్‌రెడ్డి, ఒఆర్‌డబ్ల్యు లక్ష్మీదేవి, ఎఎన్‌ఎం వరలక్ష్మి, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

### ఎంపీపి పదవికి కోసం వాదులాడుకుంటున్న వైసీపీ నాయకులు ఎంపీపి పదవికి రాజీనామ చేయాలని వైసీపీలో కుమ్ములాట



ఎంపీపి పదవికి కోసం వాదులాడు కుంటున్న వైసీపీ నాయకులు

బుక్కరాయసముద్రం నవంబర్ 24 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం పంచాయితీ పరిదిలోని కొట్టాల పల్లి గ్రామంలో శుక్రవారం మా నమ్మకం నువ్వేజగన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎంపీపీ సునీత, బుక్కరాయ సముద్రం 1వ ఎంపీటీసి సభ్యరాలు కాలవ వెంకటలక్ష్మి తోపాటు ఇతర ప్రజాప్రతి నిదులు హాజరైనారు.మా నమ్మకం నువ్వేజగన్ కార్యక్రమం నిర్వహించే సమయంలో ప్రజాప్రతి నిదులను వేదికమీదికి ఆహ్వానించేసమయంలో ఎంపీపీ సునీత,ఎంపీటీసి కాలవ వెంకటలక్ష్మి మధ్య ఎంపీపీ పదవికి రాజీనామచే యాలని వాగ్వాదం ఇరువురు మధ్య మాటల యుద్దం చోటుచేసుకుంది.పార్టీ అధిష్టానం ఎలా చెప్పితే అలా నడుచుకుంటామని ఇరువురు మధ్య మాటల యుద్దం చోటుచేసుకుంది. పోలీసులు రాకతో సద్దుమనిగిన గొడవ,అనంతరం మా నమ్మకం నువ్వేజగన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మండల ప్రజాప్రతినిదులు,అధికారులు తదితిరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించండి - ఎమ్మెల్యే సిద్దారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పివి సిద్దారెడ్డి



సంక్షేమ పథకాల ఫ్లాగ్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

నల్లచెరువు, నవంబర్ 24, ప్రభాతవార్త:

మండల పరిధిలోని అల్లుగుండు గ్రామ సచివాలయ పరిధిలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సిద్దారెడ్డిని గ్రామ ప్రజలు, సచివాలయ సిబ్బంది పుష ్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం సంక్షేమ పథకాల డిస్ప్లే బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భ ంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో చేసిన అభివృద్దిని గత ప్రభుత్వాలు చేసిన అభివృద్దిని ప్రజలకు వివరించాలని వైసిపి శ్రేణులకు ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. మన ప్రభుత్వంలో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయి, ఒక్కొక్క సంక్షేమ కార్యక్రమం ద్వారా ఏ విధంగా లబ్ది చేకూరినదో ఈనాడు జగనన్న చేపట్టిన కార్యక్రమం ద్వారా ఇంటిని సందర్శించినప్పుడు కుటుంబ సభ్యులకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి శకుం తల, ఎంపిపిలు రమణా రెడ్డి, వైస్ ఎంపిపి నారాయణస్వామి, మండల కన్వీనర్ హైదర్‌వలి, సహకార సంఘం అధ్యక్షులు జయచంద్రారెడ్డి, ఎంపిటిసిలు భాస్కర్‌రెడ్డి, డైరెక్టర్ ఆదిమూర్తి, జేసిఎస్ ఇన్‌చార్జ్‌లు రాజశేఖర్, హరినాథ్‌రెడ్డి, రఫీ , సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## నూతన జంటను ఆశీర్వదించిన తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి దంపతులు





నూతన దంపతులను ఆశీర్వదిస్తున్న తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి దంపతులు

అనంతపురం, నవంబర్ 24 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురంలోని రెవెన్యూ భవన్‌లోని కళ్యాణమండపంలో శుక్రవారం జరిగిన పాపంపేటకు చెందిన లలిత్‌కుమార్‌రెడ్డి, శిరీష వివాహ వేడుకకు వైఎస్ పి జిల్లా నాయకులు తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి, నయనతారెడ్డి దంపతులు హాజరై నూతన జంటను ఆశీర్వదించారు. అదేవిధంగా వైసిపి బిసి సెల్ నాయకులు ధనంజయయాదవ్, తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## జగనన్న చేపట్టిన కార్యక్రమాన్ని సఫలీకృతం చేయండి - ఎమ్మెల్యే సిద్దారెడ్డి

నంబులపూలకుంట, నవంబర్ 24, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఎదురుదొన గ్రామ సచివాలయ పరిధిలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం విజయవంతం చేయడానికి కృషి చేయాలన్నారు. ప్రతి సచివాలయం పరిధిలో ప్రజలకు ఎంత లబ్ది చేకూరినదో తెలియజేసే డిస్ప్లెబోర్డు గూర్తి ప్రతి ఒక్కరికీ వివరించాలన్నారు. కుటుంబాన్ని సందర్శించినప్పుడు ఆ కుటుంబానికి ఎంత లబ్ది చేకూరినదో తెలియజేసి మళ్ళీ జగనన్న అధికారంలోకి రావాలి అంటే మనందరి మద్దతు కావాలని ప్రజల మద్దతును సేకరించాలన్నారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్క వైసిపి కార్యకర్త కృషి చేసి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిలు,జెడ్పిటిసిలు, అధికారులు, వైస్ ఎంపిపిలు, కోఆప్షన్ సభ్యులు, ఎంపిటిసిలు, మండల కన్వీనర్లు,జెసిఎస్ ఇన్‌చార్జ్‌లు, సర్పంచ్‌లు, వివిధ శాఖల చైర్మెన్‌లు,డైరెక్టర్‌లు, మాజీ ప్రజా ప్రతినిధులు, సోషియల్ మీడియా సోదరులు, పోలింగ్ బూత్ మేనేజర్‌లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, కన్వీనర్లు, సంబంధిత అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్‌లు మరియు వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమంపై సమావేశం



మాట్లాడుతున్న ఎంపిడిఒ యోగానందరెడ్డి

పుట్లూరు నవంబర్ 24 ప్రభాతవార్త

వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార ్యక్రమంపై శుక్రవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ యోగానందరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి ఒక వాహనం పుట్లూరు మండలంలోని ఏ.కొండా పురం గ్రామానికి జనవరి 1వతేదీన మధ్యాహ్నం చేరుకుంటుందన్నారు. ఈ వాహనం జనవరి 12వతేదీ వరకు రెండు గ్రామ పంచాయతీల్లో పర్యటిస్తుం దని, ఆయా కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్దిదారులతో మాట్లాడడం జరుగు తోందని, అర్హత వుండి ఎవరైనా పథకం పొందక పోతే వారి నుండి దరఖా స్తులు తీసుకుని వారికి ఆ పథకం వర్తింపచేయడం జరుగుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆ గ్రామ పంచాయతీ స్థాయిలో సర్పంచు అధ్యక్షతన గ్రామ అధికారులతో ఉత్స వ కమిటీ, స్వాగత కమిటీ, కల్చరల్ కమిటీలు ఏర్పాటు చేసి, కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్దిదారులను హాజరుప రిచి పుట్లూరు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో వికసిత భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం నిర్వహించడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలకు వాహనం వచ్చినప్పుడు ఆయా గ్రామాల్లోని గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, ప్రజలు అందరూ తప్పకుండా హాజరై కార్యక్రమం జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## రేషన్ పంపిణీ వాహనాలపై ప్రధాని నరేంద్రమోడి ఫోటో ఏర్పాటు చేయాలి



తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న బిజెపి నాయకులు

యాడికి, నవంబర్ 24 ప్రభాతవార్త

మండలంలోని వినియోగదారులకు రేషన్ పంపిణీ చేసే వాహనాలపై భారత ప్రధాని నరేంద్రమోడి ఫోటో ఏర్పాటు చేయాలని కోరుతూ శుక్రవారం బిజెపి నాయకులు తహశీల్దార్ బాలమ్మకు వినతిపత్రం అంద చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షే మం కోసం కేంద్ర ప్రభుత్వం ఉచితంగా ప్రతి ఒక్కరికి 5 కిలోల చొప్పున బియ్యం అందిస్తోందన్నారు. ప్రతి నెలా రాష్ట్రంలో 6 వేల కోట్ల రూపాయలతో 17 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని కేంద్ర ప్రభుత్వం పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఉచితంగా పంపిణీ చేస్తోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బియ్యం పంపిణీ చేసి వాహనాలకు కేంద్ర ప్రభుత్వం 60 శాతం నిధులు వెచ్చిస్తుండగా రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు ఇస్తోందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర పౌరసరఫ రాలశాఖ మంత్రి, సంబంధిత అధికారులు సమన్వయంతో ప్రతి రేషన్ వాహనంపై ప్రధానమంత్రి నరేంద్రమోడి ఫోటోను ఏర్పాటు చేయాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి అసెంబ్లీ కన్వీనర్ గంగాధర్, జిల్లా ఒబిసి మోర్చా కార్యదర్శి మురళీకృష్ణ, యాడికి మండల ఒబిసి అధ్యక్షులు రంగస్వామి, జిల్లా ఒబిసి ఐటి సెల్ కన్వీనర్ మంజునాథ్‌గౌడ్, యాడికి మండల ప్రధాన కార్యదర్శి చింతా చౌడయ్య, ఎస్‌సి మోర్చా మండల అధ్యక్షులు వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## పతి ఒక్కరు స్త్రీ హింసను నిరోధించాలి - ఆర్డీటి



స్త్రీ హింస నిరోధముపై ప్రసంగిస్తున్న ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి



ర్యాలీలో పాల్గొన్న పాఠశాల విద్యార్థినిలు

యాడికి, నవంబర్ 24 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఎంపిడిఒ సమావేశపు భవనంలో శుక్రవారం ఆర్డీటి ఆధ్వర్యంలో మహిళలకు స్త్రీ హింస నిరోధంపై పలువురు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ గృహహింస, స్త్రీ హింస వాటి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ప్రధానంగా విద్యార్థులు వాటిపై పూర్తి అవగాహన కలిగి వుండాలన్నారు. ఇరుపొరుగు ఇళ్లల్లో మహిళలను హింసకు గురిచేస్తుంటే తమ దృష్టికి తీసుకరావాలని ఎస్ఐ సూచించారు. అనంతరం ఆర్డీటి అధికారులు పాఠశాల విద్యార్థినిలతో భారీ ర్యాలీ నిర్వహించారు. గృహ హింస నిర్మూలించాలి, స్త్రీ హింస నిరోధించాలి అంటూ విద్యార్థులు ప్లకార్డులు చేతబూని తహశీల్దార్ కార్యాలయం, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, చింతవనం ఆంజనేయస్వామి ఆలయం, వైఎస్ఆర్ కూడలి మీదుగా ర్యాలీ కొనసాగింది. అనంతరం మానవహారంగా ఏర్పడి స్త్రీలను గౌరవించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ లక్ష్మినారాయణ, ఆర్డీటి ఆంజనేయులు, సిబ్బంది ఆనంద్, డ్వాక్రా సంఘం మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన రమేష్‌రెడ్డి



గృహప్రవేశానికి హాజరైన రమేష్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 24 ప్రభాతవార్త

పట్టణ సమీపంలోని రమేష్‌రెడ్డికాలనీలో శు క్రవారం జరిగిన కౌన్సిలర్ రఫీ నూతన గృహప్రవేశ కార్యక్రమానికి వైసిపి రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన కౌన్సిలర్ రఫీకి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ స్త్రీ హింస నిర్మూలన దినం



మానవహారంగా ఏర్పడి నినాదాలు చేస్తున్న దృశ్యం

అమడగూరు, నవంబర్ 24 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని చౌడేశ్వరి కళ్యాణమండపంలో ఆర్డీటి సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ స్త్రీ హింస నిర్మూలన దినాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థినీ, విద్యార్థులు, సిబ్బంది బస్టాండ్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఇందులో భాగంగా స్త్రీల పట్ల హింస తగ్గాలని, భ్రూణహత్యలు నివారించాలి, వరకట్నపు చావులు ఆపాలని, స్త్రీల పట్ల చులకన బావం, వివక్షత విడనాడాలని వారు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా స్టాఫ్ సిఇఒలు మధు, సురేష్, ప్రశాంత్‌కుమారి, శశికుమార్, గోరంట్ల ఏరియా టీం లీడర్ నర్సింగ్‌రావ్, కదిరి రీజనల్ డైరెక్టర్ శాంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటా సంక్షేమమే జగనన్న ధ్యేయం

### -వైసిపి పట్టణాధ్యక్షులు జావిద్‌ఖాద్రీ



పథకాలను వివరిస్తున్న సాయిప్రతాప్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 24 ప్రభాతవార్త

ప్రతి ఇంటా సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డి ధ్యేయమని వైసిపి తాడిపత్రి పట్టణాధ్యక్షులు జావిద్‌ఖాద్రీ పేర్కొన్నారు. పట్ట ణంలోని కృష్ణాపురం-2 సచివాలయంలో శుక్రవారం ఆంధ్ర ప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాల ని కార్య క్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్య క్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరిగిందన్నారు. ఇందులో భాగంగా సచివాలయం పరిధిలో లబ్దిదారులకు 13,33,18,163 రూపాయలు ప్రత్యక్షంగా, పరోక్షంగా 5,25,56,265 రూపాయలు మొత్తం 18, 57,74,428 రూపాయల లబ్ది చేకూరిందన్నారు. ప్రజలు గుర్తుపెట్టు కోవాల్సింది ఏమంటే టిడిపి నాయకులు కల్లిబొల్లి మాటలు చెప్పి మిమ్ముల ను నమ్మించడానికి ఒక అవకాశం ఇవ్వాలని మీ ముందుకు వస్తారన్నారు. ఎవరు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారో, ఎవరు అపద్దపు హామీలు ఇస్తున్నారో గుర్తించి వచ్చే ఎన్నికల్లో ముఖ్యమ ంత్రి జగనన్న చేసిన సహాయం మరవకుండా ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని గెలిపించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు బాబయ్య, కిరణ్‌రాయల్, రియాజ్, షబ్బీర్, గోరా, హాజీ, షావలి, వైసిపి యువనాయకులు, తదిత రులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అలంకరణలో శ్రీరాజరాజేశ్వరిదేవి



శ్రీరాజరాజేశ్వరి దేవిని అలంకరించిన దృశ్యం

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 24 ప్రభాతవార్త

పట్టణ సమీపంలోని పెన్నా నది తీరాన వెలసిన పురాతన శ్రీబుగ్గరామ లింగేశ్వరస్వామి ఆలయంలో వెలసిన శ్రీరాజరాజేశ్వరి దేవి అమ్మవారు శుక్రవారం ప్రత్యేక అలంకర ణలో భక్తులకు దర్శనమిచ్చారు. కార్తీక మాసం పురస్కరించుకుని ఉదయం అర్చకులు మహేష్ శర్మ, రవిశర్మ, తేజస్వామి, గంగా ధర్‌శర్మలు అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీబుగ్గ రామ లింగేశ్వరస్వామికి అర్చకులు చంద్రశేఖ ర్‌శర్మ, నందుస్వామి, రామకృష్ణశర్మలు పంచామృతాభిషే కాలు నిర్వహించి స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేక ంగా అలంకరించారు. అదేవిధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనే యస్వామికి, నవగ్రహాలకు శంకరయ్య శర్మ, గిరిశర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు.

## మహిళలు దిశయాప్ పట్ల అవగాహన కలిగి ఉండాలి



మహిళలకు అవగాహన కల్పిస్తున్న ఎఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్

యల్లనూరు, నవంబర్ 24 ప్రభాతవార్త

మహిళలు దిశయాప్ పట్ల అవగాహన కలిగి వుండాలని ఎఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. అంతర్జాతీయ స్త్రీ హింస నిర్మూలన దినం సందర ్బంగా ఆర్డీటి సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించి న కార్య క్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మహిళలు దిశయాప్ పట్ల అవగాహన కలిగి వుండాలన్నారు. అదేవిధంగా హెల్ప్‌లైన్ నెంబర్లు 100, 181, 1098, 101, తల్లిదండ్రులుగా పిల్లల పట్ల తీసుకోవాల్సిన బాధ్యత, నేర్పించాల్సిన విలువలు, క్రమశిక్షణతో పెంచితే స్త్రీలపై జరుగుతున్న నేరాలు, మరియు హింసను అరికట్టవచ్చని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీటి ఎటిఎల్ సురేష్, లైల్డ్ డిపార్ట్‌మెంట్ డైరెక్టర్ శిల్ప, తదితరులు పాల్గొన్నారు.

## పేదల పాలిటి పెన్నిధి

### - 2వవార్డులో సమస్యలు పరిష్కరించిన ఫయాజ్‌బాషా



పనులు చేయిస్తున్న ఫయాజ్‌బాషా

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 24 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని 2వ వార్డులో అటు అభివృద్ధి పరంగా, ఇటు మున్సిపాలిటీ పరంగా ఖర్చుతో కూడుకున్న సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. దీంతో ఆ వార్డు ప్రజలు అన్నా సమస్య వుంద నగానే సహృదయంతో స్పందిస్తూ ఆ వార్డు కౌన్సిలర్, ఫయాజ్‌బాషా ట్రస్ట్ చైర్మన్ హీరాపురం ఫయాజ్‌బాషా లక్షలాది రూపాయలను ఖర్చు చేస్తూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడంతో పాటు పేదలకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తూ పేదల పాలిట పెన్నిధిగా నిలుస్తున్నారు. శ్రీమంతుడు అంటే కేవలం సినిమాలో మాత్రమే చూపిస్తున్న ఈ రోజుల్లో సభ్య సమాజంలో నిజమైన శ్రీమంతుడు మా ఫయాజ్‌బాషా అంటూ వార్డు ప్రజలు ఆయనను కొనియాడుతుంటారు. ఫయాజ్‌బాషా పేరు కోసం కాకుండా ఒక మంచి దృక్పథంతో ప్రజలకు అందుబాటులో వుంటూ అటు రాజకీయంగా ఇటు సేవా కార్యక్రమాల పరంగా తనదైన మార్క్ వేసుకున్నారని ప్రజలు పేర్కొంటున్నారు.

## విద్యుత్‌షాక్‌తో కౌలురైతు మృతి



మృతి చెందిన రమేష్

యల్లనూరు, నవంబర్ 24 ప్రభాతవార్త

మండలంలోని గొడ్డుమర్రి గ్రామంలో విద్యుత్ షాక్‌కు గురై రమేష్ (29) అనే కౌలురైతు మృతి చెందాడు. వివరాలు ఇలా వున్నా యి. గొడ్డుమర్రి గ్రామంలోని వెంకటకృష్ణారెడ్డికి చెందిన మూడు ఎకరాల పొలాన్ని రమేష్ గత ఐదు సంవత్స రాలుగా కౌలుకు తీసుకుని అందులో దానిమ్మ పంట సాగుచేస్తు న్నాడు. శుక్రవారం దానిమ్మ పంటకు నీరు పెట్టేందుకు తోట వద్దకు వెళ్లిన రమేష్ మోటర్ ఆన్ చేయడానికి గాను మోటర్‌కు వున్న వైర్లు విద్యుత్ ఫోల్‌కు కనెక్షన్ ఇస్తున్న సమయంలో అందులోని ఒక వైరు రమేష్‌కు తగలడంతో విద్యుత్‌షాక్‌కు గురై మృతి చెందాడు. మృతునికి భార్య సాత్విక, కుమారులు ఆకాష్ (3), రణదీప్ (1) వున్నారు.

## రథోత్సవంలో పాల్గొన్న ఏపిఐఐసి చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి





రథోత్సవంలో పాల్గొన్న నాయకులు తదితరులు

అనంతపురం, నవంబర్ 24 ప్రభాతవార్త బ్యూరో

రాయదుర్గం నియోజకవర్గంలోని రాయదుర్గం మండలం 74ఉడేగోళం గ్రామంలో శుక్రవారం కన్నుల పండువగా జరిగిన శ్రీ ఆంజినేయస్వామి రథోత్సవంలో ఏపిఐఐసి చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి, రాయదుర్గం మాజీ మున్సిపల్ చైర్మన్ గౌని ఉపేందర్‌రెడ్డి, మాధవరెడ్డి తదితర నాయకులు, ప్రజలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ ఉత్సవానికి వివిధ గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

04ATP24_04ATP24.qxd 24-11-2023 PM 10:52 Page 1



# ప్రజలకు అండగా వైసీపీ ఆవిర్భావం

## - రాబోవు ఎన్నికల్లో ప్రతిపక్షాల అడ్రస్ గల్లంతు.. ఏకైన పార్టీగా వైసీపీ రూపాంతరం - మరోసారి ముఖ్యమంత్రిగా జగన్‌ను నన్ను లక్ష మెజార్టీతో ఎమ్మెల్యేగా ఆశీర్వదించండి - గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి - మాజీ మార్కెట్‌యార్డ్ చైర్మెన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి ఆద్వర్యంలో వైసీపీ తీర్థం పుచ్చుకున్న 100 మంది

పామిడి, నవంబర్ 24 ప్రభాతవార్త

ప్రజలకు అండగా వైసీపీ ఆవిర్భవించిందని పార్టీ అధినేత, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమమే లక్ష్యంగా ముందుకెళ్తూ సం క్షేమ పథకాల ఫలాలను నేరుగా ప్రజల ధరికి చేరుస్తుండటం ద్వార వారంతా సుభిక్షంగా ఉన్నారని గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి పేర్కొ న్నారు. గుత్తి మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మెన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి ఆద్వర్య ంలో శుక్రవారం పట్టణానికి చెందిన టిడిపి ఇతర పార్టీలకు చెందిన 100 మంది వైసీపీ తీర్థం పుచ్చుకోగా వారందరికీ గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెం కట్రామిరెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి సాదరానంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రా మిరెడ్డి మాట్లాడుతూ జగనన్నతోనే ప్రజాభ్యు న్నతి సాధ్యం అన్నా రు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు 100 శాతం నెరవేరుసూ్త ప్రజల అవసరాలకు అనుగుణంగా పథకాలను అమలు చేస్తున్న జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉం డటం గర్వకారణం అని తెలియజేశారు. నియోజకర్గ అభ్యున్న తికి పాటుపడుతూనే ప్రత్యేకంచి పామిడి పురోగాభివృద్దికి కృషి చేయటం జరుగుతుం దన్నారు. ఎన్నికల పుడు జగన్మోహ న్‌రెడ్డి ఇక్కడ పర్యటిం చినప్పు డు పామిడి ప్రజల విన్నపం మేరకు వారి ఇబ్బందులకు గుర్తించి నగరపం చాయతీని గ్రామపంచాయతీగా మారుస్తామని హామి ఇవ్వటం జరిగిందని అధికారాన్ని చేపట్టిన వెంటనే పామిడిని గ్రామపంచాయతీగా మార్పు చేయి ంచి త్రాగునీరు, రోడ్డు, డ్రైనేజీలు, విధ్యుత్ సరఫరా ఇతరత్ర సమస్యల న్నిం టినీ పరిష్కరిస్తూ ఎన్నడూ లేనివిదంగా అభివృద్ధి చేస్తు న్నామని ప్రస్తుతం రూ.5 కోట్ల నిధులను విడుదల చేయించా మని త్వర లోనే పట్టణ రూపురే ఖలు మారబో తున్నాయని వివరించారు. సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి ప్రజల వద్దకే పాలనను అందించి పథకాల ఫలాలన్నీ నేరుగా వారి ధరికే చేరుస్తున్నామన్నారు. ఒకప్పుడు టిడిపి కంచు కోటగా చెప్పుకుంటున్న పామిడి ప్రస్తుత తరుణంలో జగన్మోహన్‌రెడ్డి పాలనలో జరుగుతున్న అభివృద్ధి సాధిస్తున్న ప్రగతి చూసి ప్రజానికి వైసీపీకి కంచుకోటగా మార్చి వేశారన్నారు. ఈక్రమంలో టిడిపి ఇతర పార్టీల వారు పార్టీలో చేరటం శుభ పరిణామం అని త్వరలోనే వలసల పర్వం కొనసాగుతుందన్నారు. రాష్ట్రంలో రాబోవు ఎన్ని కల్లో ప్రతిపక్ష పార్టీల అడ్రసులు గల్లంతు అవుతాయని 175కి 175 స్థానాలను వైసీపీ కైవసం చేసుకుని తిరుగులేని శక్తిగా ఆవిర్భవిస్తుందని జోస్యం చెప్పారు. అభివృద్దికి కేరాఫ్ అడ్రస్‌గా మారిన ముఖ్యమంత్రి జగన్మో హన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా నన్ను లక్ష మెజార్టీతో ఎమ్మెల్యేగా మరోసారి ఆశీ ర్వదించి గెలిపించాలని ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ప్రజలను అభ్యర్థించారు.

**నిజమైన నాయకుడు పెమ్మక చెన్నకేశరెడ్డి :** అహర్నిశలు పార్టీ కోసం శ్రమిస్తున్న నిజమైన నాయకులు పెమ్మక చెన్నకేశరెడ్డి అని గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి కొనియాడారు. రాజకీయ రంగంలో నాయకు లుగా ఎదిగిన వారంతా స్వలాభాన్ని ఆశిస్తారని కాని చెన్నకేశవరెడ్డి మాత్రం దేన్నీ ఆశించకుండా పార్టీ కార్యకర్తలకు అండగా నిలుస్తూ వారికి ఎలాంటి కష్టమొచ్చినా నేనున్నానంటూ భరోసా కల్పిస్తున్నారని తెలిపారు. ఎప్పుడూ ప్రజల్లో ఉంటూ ప్రజల కోసమే నేను అంటూ ప్రజల్లో ఒక్కడిగా ఉండటం ద్వార ఎనలేని ప్రజాధరణను పొందారని ఆయన పేరు చెబితేనే శ్రేణులు, ప్రజలు కేరింతలు కొడుతుం డటమే అందుకు నిదర్శనం అన్నారు. ఇక వైసీపీ ఆవిర్భావం నుండి పార్టీకి ఎనలేని సేవల ందిస్తున్న ఎద్దులపల్లి చుక్కలూరు రామకృష్ణారెడ్డి ఎప్పుడూ నవ్వుతూ పార్టీ నాది పార్టీ కోసమే నేను అన్నట్టు వ్యవహరి స్తుండటం గరి ్వంచదగ్గ విషయం అన్నారు. అనేక పదవులను అలంకరించి ఇప్పటికీ గర్వాన్ని ప్రదర్శించకుండా పార్టీలో తనదైన ప్రత్యేకతను పొందుతున్నారని అలాంటి నాయకుని సేవలు మనకు చాలా అవసరం అన్నారు. ఇదేక్రమంలో పట్టణంలో బలమైన సా మాజిక వర్గానికి చెందిన జోజోడే కుమార్‌ను ఇటీవలే పార్టీ పట్టణ కన్వీనర్‌గా అధిష్టానవర్గం నియమించిందని ఆయన పార్టీ కోసం చేసిన సేవలను గుర్తించి ఆయనకు సముచిత స్థానాన్ని కల్పించటం జరిగిందన్నారు. మీరంతా కార్య కర్తలు, నాయకుల సమన్వయంతో పార్టీని విజయపతంలో నడిపించాల్సి న అవసరం ఎంతైనావుందని ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి వారికి తెలియజేశారు. అంత కుముందు గుత్తి మార్కెట్‌యార్డ్ చైర్మెన్ పెమ్మక చెన్న కేశవరెడ్డి ఆద్వర్య ంలో వైసీపీ శ్రేణులు పట్టణంలో భార్టీ ర్యాలీ చేపట్టి వైఎస్ ఆర్, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలతో నివాళులు అర్పిస్తూ పెద్దఎత్తున బాణాసంచాను పేలుస్తూ ఆపార్టీ కార్యాలయానికి చేరుకున్న క్రమంలో ఎమ్మె ల్యే వై.వెంకట్రామిరెడ్డి రావటం ఆయనకు శ్రేణులు ఘనస్వాగతం పలి కారు. ఈకా ర్యక్రమంలో నాయకులు చుక్కలూరు దిలీఫ్‌రెడ్డి, జానకిరామిరెడ్డి, సర్ప ంచులు నారాయణస్వామి, నాగేశ్వర్‌రెడ్డి, వంకరాజుకాల్వ నరశింహ, పి.కొత్త పల్లి అనీల్‌కుమార్‌రెడ్డి, అబూ సాలెహా, చంద్రశేఖర్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, చుక్క ల సూరి, రామచంద్ర, రజాక్, బట్టీ సూరి, శివరాథోడ్, గౌరప్ప ఉమేష్, చిన్నరా యుడు, రెక్కల చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డికి స్వాగతం పలుకుతున్న పెమ్మక చెన్నకేశవరెడ్డి


బోయ సామాజికవర్గం వెంకట్రాముడును పార్టీలోకి ఆహానిస్తున్న ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి


సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి


పార్టీలోకి చేరిన వారితో ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి

# మృతురాలి కుటుంబాని బీమా డబ్బులు అందజేసిన ఎమ్మెల్యే

కొత్తచెరువు, నవంబర్ 24, ప్రభాతవార్త

మండల పరిధిలోని ఇళ్ళవెంకటంపల్లి గ్రామానికి చెందిన రైతు మైలవరం హనుమంత రెడ్డి ఈ యేడాది మే 17 హఠన్మరం చెందారు. దీంతో ఆయనకుటుంబానికి ఎడిసిసి బ్యాంకు తరపున బీమా డబ్బులు రూ.2 లక్షలు మంజూరయ్యాయి. దీంతో శుక్రవారం పుట్టపర్తిలోని ఎమ్మెల్యే కార్యాలయం నందు మృతుడు హనుమంత రెడ్డి భార్య మైలవరం లక్ష్మిదేవికి ఇందుకు సంబంధించిన చెక్‌ను ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఆమెకు ముఖ్యమంత్రి సహాయనిధి క్రింద గత నెలలో ఒక లక్షల 63 వేల రూపాయలను వారి ఖాతాలలోకి జమ చేసినట్లు తెలి యజేశారు. అలాగే వైఎస్ఆర్ బీమా క్రింద 5 లక్షల రూపాయలు త్వరలోనే మంజూరుకానున్నట్లు తెలియజేశారు.

ప్రభుత్వం నిరుపేదలకు అన్ని విధాల ఆదుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలియజేశారు. మృతుడికి ముగ్గురు అడపిల్లలు, ఒక కుమాడు ఉండగా, కుటుంబ యజమాని మృతితో దిక్కుతెలి యని పరిస్థితులు ఎదుర్కొంటున్న తరుణంలో ఈ బీ మా మొత్తం రావడం తమకు ఎంతో ఊరటనిచ్చిందని మృతుడి భార్య లక్ష్మిదేవి తెలియజేశారు. తమ పరిస్థితిని అర్థం చేసుకొని ప్రభుత్వం తరపున, ఎడిసిసి బ్యాంకు తరపులన సహాయం అందించడం పట్ల ముఖ్యమంత్రి వై.ఎస్.జగనో ్మహన్ రెడ్డి, ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తలమర్ల మాజీ సింగిల్ విండో ప్రసిడెంట్ రెడ్డప్పరెడ్డి, మాజీ సర్పంచ్ శ్యాంసుందర్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు పోతిరెడ్డి, వైస్‌ప్రసిడెంట్ రాంభూపాల్ రెడ్డి, రిటైర్డ్ టీచర్ నరసింహారెడ్డి, సిద్ధరాంపురం బిఆర్‌పి కేశప్ప, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


లక్ష్మిదేవికి చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

# గంజాయి విక్రయదారులు అరెస్టు

అనంతపురం, నవంబరు 24, ప్రభాతవార్త ప్రతినిధి

నలుగురు గంజాయి విక్రయదారులను అరెస్టు చేసి వారి నుంచి 3.5 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్టు ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్ తెలి పారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సామావేశంలో ఎస్పీ మా ట్లాడుతూ అనంతపురం భవానీనగర్‌కు చెందిన షేక్ సోనూ, వేపచెర్ల దిగువ తండాకు చెందిన దొంగావత్ శివ శంకర్ నాయక్, గుత్తి టౌన్‌కు చెం దిన పీరం గణేష్‌కుమార్‌లు అరెస్టు అయిన వారిలో ఉన్నారు. ఈ ముగ్గురిలో షేక్ సోనూ ముఖ్యమైన నిందితురాలు. రాయచోటికి చెందిన బాబ్జీతో 4 సంవ త్సరాల క్రితం వివాహమయ్యింది. తన భర్త యాక్సిడెంట్‌లో చనిపో యా డు. అప్పటి నుంచి పుట్టింట్లో ఉంటూ ఇళ్ల పని చేస్తూ జీవనం సాగిం చేది. ఈ క్రమంలో 8 నెలల క్రితం ఆమె తమ్ముడు షేక్ బాబా ఫక్ృ ద్దీన్ గతంలో గంజాయి వ్యాపారం చేసేవాడు. గిద్దలూరు పోలీసులకు పట్టు బడి జైలుకు పోయాడు. అప్పటి నుంచి షేక్ సోనూ కుటుంబ పోషణ కోసం సుల భంగా డబ్బులు సంపాదించవచ్చునని ట్రైన్‌లో కాకినాడ జిల్లా తునికి పోయి అక్కడి నుంచి గుర్తు తెలియని వ్యక్తితో రూ.10వేలు పెట్టి ఒక కేజీ గంజాయి తెచ్చి రహస్యంగా పటాన్ జాఫర్‌ఖాన్‌తో కలిసి ఇంటి వద్దనే చిన్న పాకెట్ లుగా కట్టి కేజీ 15 నుంచి 20 వేల రూపసాయల వరకు అమ్మేది. ఆ క్రమంలో గంజాయి కొనేందుకు ఆమె తుని వచ్చిన ప ్డు గంజాయి వ్యాపా రము చేసే గుత్తి మండలం కొత్తపల్లికి చెందిన ముంబై నరేష్, అనంతపురానికి చెందిన పవన్‌కు మార్‌లు పరిచయమయ్యారు. సదరు నరేస్ గుత్తికి చెందిన పీరం గణేష్‌కు ఇంకా కొంద రికి గంజాయి అమ్మేవాడు. ఇంకా అప'డప''డు శివశంకర్ నాయక్‌కు, పీరం గణేష్ కుమార్ కూడా గంజాయి అమ్మేది, శివశంక ర్‌నా యక్ అప్పుడప్పుడు షేక్ సోనూతో కొనేవాడు. గుత్తికి చెందిన పీరం గణేష్‌కువ ార్ ముంబై నరేష్‌తో గంజాయి కొటూ వ్యా పారం చేసే వాడు. సదరు నరేష్ వద్ద గంజాయి లేనప్పుడు అతడి చెప్పిన మేరకు అనంతపు రానికి చెందిన షేక్ సోనూతో గంజాయి కొనేవాడు. ఈ క్రమంలో శుక్రవారం షేక్ సోనూ తుని నుంచి తెచ్చిన గంజాయి శివశంకర్ నాయక్‌కు, బోయ నరేస్‌లు అమ్ముతుండగా వచ్చిన సమాచారం మేరకు గుత్తి రోడ్డులోని మిర్చి యార్డు సర్కిల్ వద్ద ముగ్గురిని అరెస్టు చేశారు. సిబ్బంది ఒన్‌టౌన్ సిఐ రెడ్డప్ప, ఎస్ఐ వెంకటేశ్వర్లు, బృందానికి ఎస్పీ అభినందించారు.


స్వాధీనం చేసుకున్న గంజా యిని చూపుతున్న ఎస్పీ అన్బురాజన్

# బీసీ మహిళా పై దౌర్జన్యం చేసిన దోషులపై తక్షణ చర్యలు తీసుకోవాలి

## ఎస్పీకి ఫిర్యాదు చేయనున్నట్లు వెల్లడి - మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు డిమాండ్.

రాయదుర్గం, నవంబర్ 24 ప్రభాతవార్త:

కణేకల్లు మండలం జక్కలవడికి గ్రామానికి చెందిన ఒక బీసీ మహిళపై ఆ గ్రామ సర్పంచ్ భర్త హనుమంతరెడ్డి అతనికి సపోర్ట్ చేసిన హెడ్‌కానిస్టేబుల్ రఘునాథ్‌రెడ్డిలపై జిల్లా ఉన్నతాధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి, టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం సాయంకాలం తన స్వగృహంలో విలేఖర్ల స మావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జక్కల వడి కిలో అక్రమ మద్యం వ్యాపారం చేస్తున్న హనుమంతరెడ్డి నిలదీసినందుకు మహిళపై దౌర్జన్యం చేశారని, దీనికి కణేకల్లు పోలీస్‌స్టేషన్లో పనిచేస్తున్న రఘునాథ్‌రెడ్డి కూడా హనుమంతరెడ్డికి సపోర్ట్ చేయడంతో మహిళపై దౌర్జ న్యం చేశారని పేర్కొన్నారు. రోజు రోజుకి వైసీపీ అరాచకాలు, దౌర్జన్యాలు పెట్రేగిపోతున్నాయని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి హిం సనే నమ్ముకున్నాడు కాబట్టి ఆయన బాటలోనే నాయకులు, కార్యకర్తలు వెళు తున్నారని ఆరోపించారు. కణేకల్లు మండలం గరుడవేడు గ్రామంలో సురేష్ అనే వైసీపీ కార్యకర్త భూమిని వైసీపీ నాయకుడు రాజగోపాల్‌రెడ్డి దౌర్జన్యంగా ఆక్రమించుకోవడానికి యత్నిం చాడని, దీంతో బాధితుడు సోష ల్ మీడియాలో వీడియో పెట్టి త న భూమి తనకు దక్కక పోతే ఆత్మహత్య చేసుకుంటానని విడి యో పెట్టడంతో వెలుగులోకి వచి ్చందన్నారు. వైసీపీ నాయకులు ప్ర భుత్వం ప్రవేశపెడుతున్న జగన న్న భూరక్ష కార్యక్రమంలో భాగం గా జగనన్న భూ భక్షకు తెర లేపారని ము ఖ్యంగా బిసిలనే టార్గెట్ చేస్తూ వారికున్న భూముల్లో సగానికి సగం కొట్టేయడమే పనిగా పెట్టుకున్నారని ఆ యన ఆరోపించారు. జగనన్న ఆంధ్రప్రదేశ్‌కు ఎందుకు కావాలో ఇలాంటి దౌర్జన్యాలకు అంటూ ప్రశ్నించారు. జిల్లా ఉన్నతాధికారులు వెళ్లి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాదులూరఉ మోహన్‌రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ పసుపులేటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కాలవ శ్రీనివాసులు

# ఇంటర్‌నెట్ సేవలు వినియోగించుకోడి - అర్బన్ బ్యాంకు చైర్మన్ మురళీధర్

అనంతపురం ఓల్డ్‌టౌన్, నవంబర్ 24 ప్రభాతవార్త

ఆధునిక టెక్నాలజీ కూడిన ఇంటర్‌నెట్ సేవలను ఉపయోగించుకోవాలని అనంతపురం అర్బన్ బ్యాంకు చైర్మన్ మురళీధర్ అన్నారు. శుక్రవారం అనంతపురం నగరంలోని వేణుగోపాల్‌నగర్‌లో ఎయిర్‌టెల్ ఎక్స్‌ట్రీమ్ ఇంటర్ నెట్ కేం ద్రాన్ని ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ నేటి టెక్నాలజీ యుగంలో ఇంటర్‌నెట్ వినియోగం అత్యంత ప్రాధాన్యం సంతరించుకుందన్నారు. ఇంటర్‌నెట్ సేవల ద్వారా టెక్నాలజీ పరంగా అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడుతూ దేశ ఆర్థిక పురోభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతోందని ఇంటర్‌నెట్ సేవల ద్వారా విద్యా, వైద్య, వ్యాపార రంగాల్లో ఆర్థిక అభివృద్ధి ఎంతగానో దోహదపడ తా యని, ప్రతి ఒక్కరూ ఇంటర్‌నెట్ సేవల్ని వినియోగించుకోవాలన్నారు. మధ్య తరగతి కుటుంబాల్లో సైతం ఇంటర్‌నెట్ సేవల ద్వారా వినోదంతో పాటు విజ్ఞానం కూడిన నేటి సమాజం ఉప యోగించుకుంటోందని ఆయన తెలియచేశారు. ఏరియా డిస్ట్రి బ్యూటర్ వరుణ్ మాట్లాడుతూ ప్రారంభోత్స వ ఆఫర్‌గా ఉచితం గా రూటర్‌ను అందిస్తు న్నామని ఆ అవకాశాన్ని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలియ చేశారు. ఈ కా ర్యక్రమంలో అర్బన్‌బ్యాంకు డైరెక్టర్ సుంకర రమేష్, జనసేన నాయకులు జయకృష్ణ, ఎయి ర్‌టెల్ ఏరియా టిఎం శివ శంకర్, టిఎస్ఎం మహేష్, డిస్ట్రి బ్యూటర్లు వరుణ్, కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.


ఇంటర్‌నెట్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అర్బన్ బ్యాంకు చైర్మన్ జెల్ మురళీధర్

# ఘనంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జయంతి వేడుకలు

అనంతపురం ఓల్డ్‌టౌన్, నవంబర్ 24 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో జనవరి నెలలో అనంతపురం నగరంలోని ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసిం హారెడ్డి 14 అడుగుల కాంస్య వి గ్రహాన్ని ఏర్పాటు చేసే ప్రదేశంలో ఆయన జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంగులకుంట నరేష్ కుమార్‌రెడ్డి, గౌరవాధ్యక్షులు గట్టిరెడ్డి భయపరెడ్డి, అనంతపురం రెడ్డి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి బిఎస్ఎన్ఎల్ రాజశేఖర్‌రెడ్డి, వేమన సంక్షేమ సంఘం కార్యదర్శి వడ్డిపల్లి గోపాల్‌రెడ్డి, వి శ్రాంత ప్రధానో పాధ్యాయులు సూర్యనా రాయణరెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య సంగ్రామం ఆరంభం కాకముందే బ్రిటీ ష్ వారిపై తిరగబడి ఎంతో మంది స్వాతంత్ర్య పోరాట యోధులకు స్ఫూర్తిగా నిలిచిన వ్యక్తి ఉయ్యాలవాడ అన్నారు. ఆయన దేశం కోసం పోరాడి బ్రిటీష్ వారి చేతిలో బహిరంగ ఉరి తీయబడడమే కాకుండా కుల మతాలకు అతీతం గా పేదలకు అండగా నిలిచా రన్నారు. అందుకే ఆయ న ధైర్య సాహ సాలను భవిష్యత్తు తరాల వారికి తెలియచేయడానికి అనంత పురం నగరంలో 14 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తు న్నామ న్నారు. ప్రతి ఒక్కరు ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొనాలని వారు పిలుపు నిచ్చా రు. ఈ కార్యక్రమంలో సాహితీ వేత్త టివి రెడ్డి, నాయకులు పాటిల్ రామకృష్ణారెడ్డి, కోనా రాజారెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, రాకేష్‌రెడ్డి, మధుసూద న్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, ఆదికేశవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చిత్రప టం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

# రహదారి పనులు ఆపి వేయడంపై సమాధానం చెప్పాలి - కందికుంట

కదిరి, నవంబర్ 24 ప్రభాతవార్త

కదిరి నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకుపోతోందని పదేపదే చెబుతున్న స్థానిక ఎమ్మెల్యే నియోజకవర్గంలోని ఎన్‌పికుంట, గాండ్లపెంట రహదారి పనులను ఎందుకు ఆపారో.. ప్రజలకు సమాధానం చెప్పాలని నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్ డిమాండ్ చేశారు. శుక్రవారం కంది కుంట నివాసంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడు తూ.. గత టిడిపి ప్రభుత్వ హయాంలోని కెసివిఆర్ కాం ట్రాక్టర్ సంస్థ ద్వారా ఎన్‌పి కుంట నుంచి కదిరి జీ మాన్ సర్కిల్ వరకు రహదారి నిర్మాణపు పనులు మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశా మన్నారు.

ప్రస్తుతం అదే సంస్థ ద్వారా టెండ''ర్లను దక్కించుకుని స్థానిక ప్రజా ప్రతినిధి సబ్ కాంట్రాక్టర్‌గా పనులు చేపడుతు న్నారన్నారు. అయితే మార్గ మధ్యంలో అక్క డక్కడ కల్వర్టు నిర్మాణాలు చేపట్టి రోడ్డు తవ్వేకి పనులు నిలి పివేయ డంతో వాహన చోదకులు, ప్రమాదానికి గురి కావడమే కాక ప్రజలు అనారోగ్యం పాల వుతున్నారన్నారు. ఇలాంటి పరిస్థితి రావడా నికి స్థానిక ప్రజా ప్రతినిధి కారణమన్నారు. పనులు నిలిపివేయడంను నిధులు లేక బాధ్యత రహితం గానా. .? అవగా హన రాహిత్యమా..? చేసిన పనులకు బిల్లులు రాక ఈ కష్టాలు ప్రజలకు వర్ణించాల్సి న పరిస్థితి ఉందో ప్రజా ప్రతినిధి సమాధా నం చెప్పాలన్నారు. వచ్చే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతామని అధికార పార్టీ నాయ కులు చేసే పనులకు ఉద్యోగస్తులు సహకరిస్తే అందుకు బాధ్యత వహించక తప్పదన్నారు. ఇప్పటికే అడ్డగోలుగా దోపిడి చేయడానికి స్థానిక ప్రజా ప్రతినిధి ఓ ఇంజినీరింగ్ అధికారిని బెదిరిస్తూ ఆయనను ఏ విధంగా జత చేసుకోవాలో మాకు తెలుసని అధికార పార్టీ నాయకులు చేస్తున్న తప్పులను ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తాం, నిలదీస్తామని స్పష్టం చేశారు.


కందికుంట వెంకటప్రసాద్

# సైబర్ నేరగాళ్ల ముఠా అరెస్టు

అనంతపురం, నవంబరు 24, ప్రభాతవార్త ప్రతినిధి

అమాయక ప్రజలను వంచించి దుబాయ్ వరకు లావాదేవీలను కలిగిన సైబర్ నేరగాళ్ల ముఠాను పట్టుకున్నట్టు అనంతపురం జిల్లా ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్ తెలిపారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమా వేశంలో ఎస్పీ మాట్లాడుతూ తిరుపతి జిల్లాకు చెందిన మహమ్మద్ సమ్మద్, వెంకటాచలం, తెలంగాణ సంగారెడ్డి జిల్లాకు చెందిన ఎం.సందీప్, అనంతపు రం నగరానికి చెందిన సంధ్యారాణిలు ఒక ముఠాగా ఏర్పడ్డారు. ఈ ముఠా ఆటను అనంతపురం పోలీసులు ఆటకట్టించారు. ఐదుగురు సైబర్ నేరగాళ్ల ముఠాను అరెస్టు చేశారు. 16 ఫేక్ అకౌంట్ల ద్వారా రూ.35.59 కోట్ల లావా దేవీలు జరిగినట్టు గుర్తించారు. రూ.14.72 లక్షలు జిల్లా పోలీ సులు ఫ్రీజ్ చేయించారు. దేశ వ్యాప్తంగా ఎన్‌సిఆర్‌బి పోర్టల్‌లో 1550 ఫిర్యాదు వచ్చా యి. వాటిలో లావాదేవీలు అంచనా వేస్తే సుమారు రూ.350 కోట్ల రూపా యల పైమాటే. యూట్యూబ్ యాడ్స్, సబ్‌స్క్రైబ్, రేటింగ్‌లకు అధిక కమీష న్లు ఇస్తామంటూ మోసాలు చేసేవారు. ఆన్లైన్ గేమింగ్, జాబ్ ఫ్రాడ్స్, ఓటిపి, పార్టు టైం జాబ్ ఫ్రాడ్స్ ఈ తరహ్యా సైబర్ మోసాలు ద్వారా అమాయ కులను బురిడి కొట్టించారు. ఈ సొమ్ము అంతా దుబాయ్ వరకు లావాదేవీలు జరిపినట్టు పోలీసుల విచారణలో వెల్లడైంది. సైబర్ నేరా లలో కీలక పాత్ర పోషిస్తున్న ఉత్తర భారతదేశానికి చెందిన ఓమ కింగ్ పిన్ కోసం జిల్లాకు చెందిన ప్రత్యేక పోలీసు బృందాలుగా గాలిస ్తున్నాయి. ప్రస్తుతం అరెస్టయిన ముఠా సభ్యు లకు రూ.20 లక్షలు కమీషన్ రూపంలో చేరడం గమనార్హం. గార్లది న్నె పోలీసుస్టేషన్‌లో ఇటీవల నమోదైన సైబర్ నేరంతో తీగ లాగితే డొంక కదిలిన వైనంగా మారి సైబర్ నేరగాళ్ల ముఠా గుట్టరట్టు చేసింది. సైబర్ నేరగాళ్ల వలలో చిక్కు కోకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిరుద్యోగ యువత, అ మాయక ప్రజలు అమాయ కత్వాన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరాలు చేసున్నారని ఎస్పీ తెలిపారు. అన్లైన్ గేమింగ్, జాబ్ ఫ్రాడ్స్, ఓటిపి, పార్టు టైం జాబ్ ఫ్రాడ్స్ గిఫ్ట్ ఫ్రాడ్స్ ఇలా ఎన్నో రకాల సైబర్ మోసాలకు దిగుతున్నారని అన్నారు. అనవ సరమైన లింకులను వాట్సాప్‌కాల్స్ మేసేజ్‌లకు స్పందించకుండా ఉండాల న్నారు. ఏదైన సైబర్ నేరం జరిగిన వెంటనే సైబర్ పోర్టల్ 1930కు స్థానిక పోలీసుస్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని ఎస్పీ సూచించారు.


మాట్లాడుతున్న ఎస్పీ అన్బురాజన్

# పండ్లతోటల రైతులకు నాణ్యమైన సేవలు అందించాలి

అనంతపురం, నవంబర్ 24 ప్రభాతవార్త బ్యూరో

పండ్లతోటల రైతులకు నాణ్యమైన సేవలు అందించాలని జిల్లా అధికారులు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ నీటి సాగు పథకం కింద ఉద్యాన శిక్షణ కేంద్రంలో శుక్రవారం సమావేశాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన అధికారి రఘునా థ్‌రెడ్డి, జిల్లా మైక్రో ఇరిగేషన్ అధికారి ఫిరోజ్‌ఖాన్ ఆధ్వర్య ంలో మైక్రో ఇరిగేషన్ కంపెనీ డీలర్లు, క్షేత్రస్థాయి సిబ్బంది, డిసిఐలు, ఏపిఎంఐపి సిబ్బంది తో పథకం అమలులో క్షేత్రస్థాయి సమస్యలపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు మాట్లా డుతూ ఏపిఎం ఐపి ద్వారా డ్రిప్పులు స్ప్రింక్లర్లు కావాల్సి న రైతులు డిజిటల్ పేమెం ట్స్‌ని గూగుల్ పే, ఫోన్ పే వంటి మార్గాల ద్వారా మాత్రమే చేయా లని ఎవరికి డబ్బు రూపాన చెల్లించరాదన్నారు. టెక్నికల్ నమూనా ప్రకారం రైతు లు పొలంలో డ్రిప్ పరికరాలు బిగించాలన్నారు. రైతులకు నాణ ్యమైన సర్వీసెస్ క్రమం తప్పకుండా ఇవ్వాలన్నారు. క్షేత్రస్థాయిలో ఆసిడ్ ట్రీట్మెంట్ విధానంపై మరియు ఫర్టిగేషన్‌పైన అవగా హన కార్యక్ర మాలు నిర్వహిం చాలన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా డ్రిప్, స్ప్రింక్లర్లకు సం బంధించిన నాణ్యమైన సర్వీస్ రైతులకు అందించాలని తెలిపారు. జిల్లా లో 12,500 హెక్టార్లకు గాను 9,885 హెక్టార్ల కు 8,072 మంది రైతుల డ్రిప్పులకు ఉత్తర్వులు మంజూరయ్యాయన్నారు. జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ ఏడాది డ్రిప్ రద్దు చేయడం కుదరదని తోటబడి కార్యక్రమంలో ఆఫ్టర్ సెల్స్ సర్వీస్‌పైన పంటలకు వచ్చు పురుగులు, వ్యా ధుల నివారణపై ఉద్యాన అధికారులతో కలిసి పని చేయాలన్నారు. ప్రస్తు త కరువు వాతావరణ పరిస్థి తుల దృష్ట్యా అరటి, కూరగాయలు, రైతులు నీటి వసతిపైన పునఃస మీక్ష చేసుకుని పంటలు వేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్, డీలర్లు, అధికారులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జిల్లా అధికారులు


హాజరైన డీలర్లు, అధికారులు

# .రైతు బిడ్డగా సీఎం కెసిఆర్ అనర్హుడు

## - రాష్ట్ర వ్యాప్తంగా కరువు సహాయక చర్యలు చేపట్టాలి - జిల్లా కలెక్టరేట్ ఎదుట సిపిఐ వినూత్న నిరసన - సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్

అనంతపురం, నవంబర్ 24 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో యుద్ధ ప్రాతిపదికన కరువు సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ సిపిఐ జిల్లా సమితి, ఎపి రైతు సం ఘం నాయకులు శు క్రవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట వినూత్న నిరసన చేప ట్టారు. ముందుగా ఎండిపోయిన వేరనుశనగ, వరి మోపులలు నీటి సర ఫరా లేక రాలిపడిన వివిధ రకాల పండ్లను ప్రదర్శిస్తూ మట్టి పాత్రలో గంజి తాగు తూ రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం డిఆర్ఓ గాయత్రి దేవికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జాఫర్ మాటా ్లడుతూ.. తాను రైతు బిడ్డని అన్ని విధాలా వారిని ఆదుకుం టానని చెప్పుకు ంటున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతు బిడ్డగా అన ర్హుడని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా 19 జిల్లాల్లో 470 మండలాల్లో తీవ్రమైన కరువు తాండవిస్తుండగా సీఎం జగన్ కేవలం 7 జిల్లాల్లో 103 మండలాలు మాత్రమే కరువు మండలాలుగా ప్రకటించడం సిగ్గు చేటన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిలు నారాయణ స్వామి, మల్లికార్జున, కార్యవర్గ సభ్యులు శ్రీరాములు, రామకృష్ ణ, కేశవరెడ్డి, నారాయణస్వా మి, రమణ, సంతోష్‌కుమార్, రాజేష్‌గౌడ్, నాగార్జున, నాగ రా జు, మల్లికార్జున, ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నప్ప యా దవ్, నాయకులు రమేష్, మనోహర్, రామాంజినేయులు, చిరంజీవి, సిపిఐ నగర నాయకులు అల్లిపీర, చాంద్‌బాషా, గాదిలింగ, మున్నాఫ్, ఇతర నాయ కులు, ఎఐటియుసి, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.


నిరసన తెలియజేస్తున్న సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్, రైతులు తదితరులు

# వైభవంగా శ్రీ - ఆంజినేయస్వామి రథోత్సవం...

రాయదుర్గం రూరల్, నవంబర్ 24 ప్రభాతవార్త:

మండల పరిధిలోని 74ఉడ ేగోళం గ్రామంలో శుక్రవారం శ్రీ ఆంజినే యస్వామి రథోత్సవా న్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి జలాభిషేకం, పుష్పాభిషేకం, కుంకుమార్చన, పంచామృ తా భిషేకం, నిర్వహించి మహామంగళహారతులు నిర్వహించారు. అనంతరం సాయంకాలం 5గంటల సమయంలో స్వామివారి రథోత్సవాన్ని గ్రామ పెద్ద ల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకునే ందుకు మాజీ మంత్రి, టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు అధ్యక్షతన స్వామి వారి రథాన్ని లాగారు. ఈ సందర్భంగా స్వామివారి ని దర్శించుకునేం దుకు రాయదుర్గం పట్టణం మరియు చుట్టు ప్రక్కల గ్రామాల నుండి తండోపత ండాలుగా భక్తాదులు హాజరై స్వామివారి దర్శనం చేసుకున్నారు.


రథాన్ని లాగుతున్న మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు.